# HANNA KRUPA

Christian Devotional Monthly Magazine

సంపుటి : 7 సంచిక : 2

ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | చీఫ్ ఎడిటర్ | 3 |
| బ్రాహ్మణ పూజారి..... | పరవస్తు | 4 |
| యజ్ఞము... | కీ॥శే॥ పండిట్ సి.హెచ్. ఫ్రాన్సిస్ | 6 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్, ఒంగోలు | 8 |
| మహాయజ్ఞము | రెవ.డా॥బి.శాంసన్, చెన్నై | |
| | రెవ.డా॥పి.జె.పంచరత్నం, నంద్యాల | 10 |
| అత్యంత ప్రియమైన అమ్మ | శ్రీమతి బి.విమలారెడ్డి, హైదరాబాద్ | 12 |
| మదర్ తెరీసా | యడవల్లి ప్రసాదరావు, హైదరాబాద్ | 14 |
| బ్రదర్ భక్తసింగ్ | డా॥ పి.చంద్రశేఖరరావు | 15 |
| విశ్వాసంలో ఓ మెట్టు | కొడవటికంటి | 16 |
| ప్రాణులతో పరిచర్య | పాస్టర్ క్రిస్టియన్‌సన్, పూణె | 18 |
| హరకుమార్ | సాక్ష్యము | 20 |
| జూలై నెల ప్రశ్న | హన్నాకృప డెస్క్ | 22 |
| తాతపూడి అనితారాయ్ | సాక్ష్యము | 23 |
| ప్రయాణంలో మజిలీ | కొడవటికంటి | 25 |
| సువార్తలలోని యేసు కథ | కొడవటికంటి | 27 |
| ఏదినిజం?ఏదిఅబద్ధం? | వి.శేఖర్‌రెడ్డి, నెల్లూరు | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



Founder :
**Kodavatikanti Emmanuel Rajendra,** B.A.,B.L.,

Editor :
**Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,(M.Phil)

Hon. Editor :
**A.N.R. Zakkam**
D.G.M., SOMA Enterprises, Rajasthan

Hon. Advisor :
**Yadavalli Prasada Rao**
D.A.O.,G.H.M.C., Hyderabad

Patrons :
**Dr. Y.S. Purushotham Reddy**
Superintendent, Rajareddy Hospital Pulivendula

**Rev. Dr. K. Joseph**
Director, I.E.R.F. Ongole

**Rev. Dr. M.S. Santhavardhan**
Director, Good News Messengers, Guntur


### చందా వివరములు

సంవత్సర చందా : రూ.150
జీవిత చందా : రూ. 3000
పోషక చందా : రూ. 5000

**చిరునామా :**
ఎడిటర్, హన్నాకృప,
54-1-23 (A), కృపాదానంవీధి, క్లాపేట,
6వ లైను, ఒంగోలు- 1.

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**
బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు

హన్నాకృప
ఆధ్యాత్మిక మాస పత్రిక

సంపాదకీయం

8

# నా కుటుంబము

నెల్లూరులో అనితారాయ్‌గారు తన కుమార్తె స్నిగ్ధను చిన్నవయసులోనే బాప్టిస్టు వరల్డ్ అలియన్స్‌వారు విదేశాలలో దేవుని పాటలు పాడుటకు రెండుసార్లు ఆహ్వానించగా అక్కడికి వెళ్లి పాటలు పాడుతుంటే పోలిగ్రాఫ్‌లో చూచి మైమరచి పోయాను అని నా కుమారుడు కొామెల్‌రాయ్ కీబోర్డు మీద శాస్త్రీయం పలికిస్తుంటే ప్రఖ్యాత గాయకుడు బాలసుబ్రహ్మణ్యంగారు 'బాబూ, నీ కీబోర్డు గురువు ఎవరు?' అని అడిగితే 'యేసుప్రభువు' అని చెప్పాడు.

మీ కుటుంబములో మీ పిల్లలు ఈ విధంగా ఆశీర్వదించ బడటానికి కారణం చెపుతారా? అన్నాను. 'నాకు దేవుడు ఇద్దరిని సంతానంగా ఇచ్చాడు. వీరిద్దరినీ వారి చిన్ననాట నుండి దేవునికి సమర్పించి దేవునిలో పెంచాను. నా కుమార్తె నోట యేసుప్రభువు పాట తప్పితే మరో పాట ఎన్నడూ రానివ్వలేదు. పుట్టిన నాటనుండి నేటి వరకు ఒక్కసారి కూడ సినిమా హాలులోగాని, మరెటువంటి ఏ స్థలములోనైనా అడుగు పెట్టనివ్వలేదు. నా కుమారుడు కీబోర్డు విషయంలో మహా ప్రజ్ఞ కలిగి ఎన్ని ప్రశంసలు పొందినా ఎందరు ఎన్నో విధా లుగా ధన సంపాదన మార్గములు చూపించినా యేసుప్రభువు నకు తప్ప మరి దేనికి కీబోర్డు వాయించలేదు. నా కుటుంబము పట్ల దేవునికి ఏదో ఉద్దేశము వుంది' అని చెప్పారు.

అనితారాయ్ కుటుంబము విషయములో మాత్రమే దేవునికి ఒక ఉద్దేశము ఉందా? దేవునికి పక్షపాతము వుందా? ఈ ప్రపంచంలో ప్రస్తుతం ఎన్ని కోట్ల కుటుంబాలు వున్నాయో అన్నిటికి ఒక్కొక్క కుటుంబమునకు ఒక్కొక్క ప్రత్యేక ఉద్దేశము దేవునికి కలదు.

'నక్షత్రముల సంఖ్యను ఆయన నియమించి యున్నాడు. వాటికన్నిటికి పేరులు పెట్టుచున్నాడు.

మానవ మేధస్సుకు అందని నక్షత్రముల సంఖ్య ఎంత? వాటికి ఒక్కొక్క దానికి ఒక్కొక్క పేరు పెట్టిన దేవుని శక్తి ముందు నేటి మానవుల సంఖ్య చాలా స్వల్పము. నేటి మానవ కుటుంబాల సంఖ్య ఇంకా తక్కువ. అటువంటప్పుడు నేడున్న ప్రతి కుటుంబమునకు ప్రత్యేక ప్రణాళికలు ఏర్పరచియున్నాడు.

నాకు తెలిసిన ఒక దైవజనునికి 12 మంది సంతానము. నామకార్ధ క్రైస్తవునిగా వున్నప్పుడు ఆ దంపతులు తమ పెద్ద కుమారుని మాత్రమే దేవుని సేవకు సమర్పించుకున్నారు. కాని వారు ప్రభువు సేవ చెయ్యటం ప్రారంభించిన తర్వాత వారి 12 మంది పిల్లలను దేవుని సేవకే సమర్పించారు.

యధార్ధవర్తనుడగు నీతిమంతుని పిల్లలు వాని తదనం తరము ధన్యులగుదురు అను దేవుని వాగ్దాన ప్రకారము వారి పిల్లలందరు ధన్యులైనారు. చాలాకాలం పిల్లలు లేక యుండిన జోర్యా పట్టణస్థుడైన మనోవా తనకు మగబిడ్డ పుడతాడని తన భార్య తనతో చెప్పినప్పుడు వెంటనే ఆ బిడ్డను ఎలా పెంచాలి, ఏమి చెయ్యాలనిన ఆలోచనలతో సంతోషింపక, నా ప్రభువా నీవు పంపిన దైవజనుడు మరల మా యొద్దకు వచ్చి, పుట్టబోవు ఆ బిడ్డకు మేము ఏమేమి చెయ్యవలెనో దానిని మాకు నేర్పునట్లు దయచేయుము అని ప్రార్ధించాడు.

యాజకుడైన ఏలీకి ప్రార్ధన జీవితము లేదు. అతను ఎన్నడూ తన కుటుంబము కొరకు దేవుని సన్నిధిలో ప్రార్ధించలేదు. అందువలన తన ఆత్మను యెహోవా సన్నిధిలో కుమ్మరించుకొనుచున్న హన్నాను మత్తురాలనుకున్నాడు. దేవుడు ఏలీతో అతని కుమారుల విషయం హెచ్చరించి నప్పుడు అతను తన కుమారులతో మాట్లాడాడు కాని మంద లించలేదు. మరి ముఖ్యంగా తన బిడ్డల మనసులు మార్చుమని దేవునికి మొరపెట్టలేదు. మొరపెడితే దేవుడు హొఫ్నీ, ఫీనెహాసుల హృదయాలను మార్చియుండే వాడేమో! చాలమంది తల్లి దండ్రులు దారితప్పిన తమ బిడ్డల విషయం పాస్టర్లను, సువార్తి కులను ప్రార్ధించమని అడుగు తుంటారు. ఇది సహజం.

ఒకనాడు ఒక తల్లితో ఆమె కుమార్తెలిద్దరు దుర్వ్యస నాలకు బానిసైన తమ సహోదరుని అతని పుట్టిన రోజున తను మారిపోతానని ప్రమాణం చేయించుకోమని బలవంతం చేస్తున్నారు. ఆ తల్లి 'అమ్మా, మీ అన్న కొరకు నేను ప్రభువును ప్రార్ధిస్తున్నాను. ప్రమాణాలు, పశ్చాత్తాపాలు మనిషిని మార్చవు. ప్రమాణం నిలుపుకోలేరు. కురువిందములైన హృదయాలను మార్చగలిగే శక్తి ఆ ప్రభువుకే వున్నది. మీరు కూడ మీ అన్న కొరకు ప్రార్ధన చేయండి' అన్నది. ఆ తల్లి చనిపోయిన 15 సంవత్సరాలకు ఆమె కుమారుడు గొప్ప దైవజనుడైనాడు.

# బ్రాహ్మణ పూజారి సత్యాన్వేషణ



**" విహ్వ్య గోప్తారాం మహక్యాదధిన కర్యుంతి హన్వా యాన పర్యతాసీన్ "**

ఆ మరుసటిరోజు సుమారు ఏడు మైళ్ళ దూరంలో వున్న ఒక సంఘ పెద్ద (చర్చి సెక్రటరీ) నా గృహమును వెదుక్కుంటూ వచ్చి, తన పరిచయ వాక్యములు ముగిసిన పిమ్మట 'బ్రదర్, మా సంఘమునకు తమరు వచ్చి తమ సాక్ష్యమును దేవుని వాక్యమును మాకు వినిపించాలని మా సంఘమంతా కోరుచున్నది' అని చెప్పాడు. నేను మౌనంగా వున్నాను. అంతలో తానే మరల 'బ్రదర్ రేపు ఆదివారం తమరు ఖాళీగా వుంటే తప్పకరండి. మీకు తీసుకొని వెళ్ళే ఏర్పాట్లు నేనే చేయిస్తాను' అన్నాడు. అందుకు నేను 'మీరేమి శ్రమ పడవద్దు నేను రాగలను' అని చెప్పి దైవ పరిచర్య సంబంధమైన కొన్ని మాటలు మాట్లాడుకున్నాక ఆయన నా యొద్దనుండి సెలవు తీసుకున్నారు. మరునాడు ఆదివారం నేను వారి గ్రామానికి వెళ్ళి వాక్యమును, నా సాక్ష్యమును వారికి చెప్పాను. వారు మరి మూడు రోజులు పొడిగించారు. తర్వాత మరలా మరి మూడు రోజులు పొడిగించారు. ఈ విధంగా మొత్తం ఏడు రోజులు పరిచర్య జరిగింది. ఆ సంఘం సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం స్థాపించబడింది. ఆ సంఘమునకు ఎటువంటి దైవజనుడు వచ్చినను ఎటువంటి వాక్యపరిచర్య చేసినా వారికి 50 లేదా 75 రూపాయలు మాత్రమే కానుక యిచ్చినట్లు రికార్డులు రుజువు చేయుచున్నవని నాకు కానుక యిచ్చు సమయమందు బహు ఆశ్చర్యముతో దేవుని స్తుతించుచు ఈ విషయమును నాతో చెప్పారు. యేసుప్రభువు బండను బ్రద్దలుగొట్టి నీళ్ళు ప్రవహింపజేయు సమర్దుడు. బండలాంటి రాతిగుండెగల వారి హృదయాలను మెత్తటి మాంసపు హృదయాలుగా మార్చి 432 రూపాయాలు ఆఖరు దినమున నా కొరకు పట్టిన కానుక నాకిప్పించెను. దేవునికి స్తోత్రములు కలుగునుగాక నా అవసరములు దేవునికి తెలుసు. అత్యవసర పరిస్థితులలో నేను అప్పులకు పరుగెత్తలేదని దేవునికి తెలుసు. నా భయంకర పరిస్థితియందు నేను దేవుని తప్ప నరుని ఆశ్రయించలేదన్న సంగతి కూడ ప్రభువుకు తెలుసు. 'సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును గాని యేసుప్రభువును ఆశ్రయించువారికి యే మేలుకొదువ యుండదు' అని బైబిలులో వ్రాయబడియున్నది. ప్రభువునకు ఆ నెల నా ఆర్ధిక పరిస్థితి తెలుసు గనుక నాకు యే మేలు కొదువ లేకుండ జేసెను. ప్రియ చదువరీ! ప్రార్ధించుటలో ముందుకు సాగుము. నా పట్ల దయచూపిన దేవుడు నీ పట్ల గూడ దయచూపగలరు.

ఒరిస్సాలో మేమున్న ఖుర్ధారోడ్‌కు సుమారు 12 కిలో మీటర్ల దూరములో పిప్పిలి అను ఒక సామాన్యమైన టౌనుగలదు. అచ్చట ఐదు రోజల సభలో నేను వాక్యపరిచర్య చేయుచుండగా మూడవ దినము రాత్రి భోజనము చేసి 15 నిమిషాలు తక్కువ రెండు గంటల రాత్రి సమయమందు చర్చి ఆవరణములో నాకివ్వబడిన ప్రత్యేకమైన గృహములో నిద్రపోతున్నాను. వెంటనే ఎవరో తలుపుతట్టిన, శబ్దము విని లేచి భయపడినందున ప్రార్ధించితిని. ఈ ప్రార్ధన సమయ మందు అనేక పర్యాయములు తలుపు తట్టిరి. తలుపు తెరచుచుండగా సుమారు 22 మందికి పైగా యౌవనస్తు లుండిరి. అందులో ఒకరు 'అయ్యా! మీతో అర్జంటుగా మాట్లాడాలని వచ్చాము' అన్నారు. 'ఏమి మాట్లాడుతారో మాట్లాడండీ' అని భయపడుతూ అన్నాను. 'ఇక్కడ కాదు మాట్లాడేది, మీ గదిలో కూర్చుని అన్ని విషయాలు మాట్లాడు కుందాం' అన్నారు. 'అసలు మీరెవరు' అన్నాను. 'మేము కొంతమంది హిందువులము, మరికొంత మంది క్రైస్తవులము. అందరం ఉద్యోగస్తులమే. కొంతమంది బ్యాంక్‌లో, కొంత మంది ప్రభుత్వ ఆఫీసులో మరికొంత మంది పాఠశాలలో పనిచేయుచున్నాము' అన్నారు. 'మీరో నాతో మాట్లాడవలసిన విషయమేమిటి?' అన్నాను. 'నేటికి మూడు రోజుల నుండి మీ ఉపన్యాసములు మైకులో వింటున్నాము. యేసుప్రభువు తప్ప మరి ఎవ్వరూ దేవుడు కారా? అని మిమ్మల్ని అడిగి తెలుసుకోవాలని మీ దగ్గరకు వచ్చాము' అని చెప్పారు.

'మీరు తెలుసుకోవడమన్నది చాలా బాగున్నది. కాని మీతోనున్న క్రైస్తవులకు కూడ ఇది తెలుసుకోవాలని వుందా?' అని అడిగాను. 'అది కాదండి, అసలు జరిగిన సంగతేమంటే ఈ క్రైస్తవ యువకులు మా స్నేహితులు. గత మూడు రోజుల నుండి ప్రతిరోజూ రాత్రులు మీరు బోధించే బోధలు మీ అనుభవ సాక్ష్యసందేశములు వీరు మాతో చెప్పుచుండగా మేము విని అత్యంత కుతూహలముతో కొన్ని సత్యములు మీ యొద్ద తెలుసుకోవాలన్న కోరికతో వీరిని కూడ తీసుకొని మీ యొద్దకు వచ్చాము' అని వారు మాట్లాడేటప్పుడు వారి

నోటినుండి మద్యపానీయపు దుర్గంధము వచ్చుచుండెను.

'అయ్యలారా! మీలో కొంతమంది నాకంటే విద్యా వంతులు, జ్ఞానవంతులును వుండి వుండవచ్చు, ఇప్పుడు చూస్తే మీరు మద్యపానమైకంతో వున్నారు. నేను చెప్పినా మీరు గ్రహింపలేని స్థితిలోయున్నారు. మీ ప్రస్తుత పరిస్థితి నాతో వాదప్రతివాదములకు దారితీయునట్లుగా కనిపించు చున్నది. ఇది మాత్రమేకాక ఇప్పుడు సుమారు రెండు గంటలయ్యింది. విశ్రాంతి తీసుకొనుట ఈ సమయమందు మనకందరికీ శ్రేయస్కరము' అని నేను అంటుండగా మధ్యలో ఒకాయన 'మీరనుకున్నట్లు ఏవియు జరుగవు. మేము త్రాగుబోతులముకాము. మేము సేవించిన మద్యపానము మా అదుపులోనే యున్నది. దాని స్వాధీనములో మేము లేము' అని అభయమిచ్చునట్లు పలికెను. సరే అని మేము అంతా నా గదిలో కూర్చున్నాము. 'రాముడు దేవుడు కాడా?' అని వారు నన్ను ప్రశ్నించారు. 'విమర్శించుటకు నాకధికారము లేదని నేనన్నాను.

'ఇది విమర్శ అని మీరనుకోవద్దు. మేము అడిగే ప్రశ్నలకు దయచేసి తమరు సమాధానమివ్వండి అంతేచాలు' అన్నారు. 'వ్యభిచారిణి గర్భమునందు జన్మించి మాదిగ కులములో పుట్టిన దానిని పరిణయమాడిన వాడు దేవునకు గురువగునా?' అన్నాను. 'కాకూడదు. అసలు దేవునికి గురువన్నవాడే ఉండకూడదు. దేవుడే సర్వమునకు గురువు. ఇంతకీ ఆ గురువెవరు? ఆ దేవుడెవరు?' అన్నారు. 'మీరెవనినైతే దేవుడు కాడా అని అడిగారో ఆయనే దేవుడు. ఆ దేవునకు గురువు వశిష్ఠుడు' అన్నాను. 'మేము మిమ్మల్ని ప్రశ్నిస్తే మీరు జవాబు చెప్పుటకు బదులు తిరిగి మీరు మాకు వేరొక ప్రశ్న వేస్తూ మమ్ములను లజ్జితులుగా చేయుచున్నారు' అన్నారు. అప్పుడు నేను 'అయ్యలారా, మీరెవని గురించి అడుగుదురో వాని విషయములో మీరు బాగా తెలిసికొని యుండవలసినది' అన్నాను. అప్పుడు వారు 'శ్రీ కృష్ణుడు దేవుడు కాడంటారా మీరు?' అని అడిగారు. 'కాదనటానికి నేనేపాటి వాడను? దయచేసి ఇటువంటి ప్రశ్నలు మీరు నన్ను అడగవద్దు. అవునని గాని కాదనిగాని అనుటకు నాకెట్టి అధికారము లేదు. వారి జోలికి నేనుపోను. నేను ఒక భారతీ యుడను. భారతదేశములోనే నివసించుచున్నాను. నా తోటి ప్రజల హృదయాలను నేను గాయపరచను నేను విగ్రహారా ధికుడనైయుండగా కనుగొనిన సత్యాలను ప్రజలకు బోధించు చున్నాను. నా యీ బోధ విని ఇష్టమున్న వారు యేసుప్రభువు యందు విశ్వాసముంచి ఆయన తట్టు తిరుగుటకు ఇష్టపడిన వారు తిరగవచ్చు. ఆయనను సేవించుటకు ఇష్టపడిన వారు సేవించవచ్చు. అయితే ఒక షరతు యేసుప్రభువుయందు విశ్వాసముంచ గోరువాడు మారుమనసు పొందవలెను. మారుమనసనగా పొగత్రాగుట, మద్యపానము సేవించుట, అబద్ధము ఆడుట, మోసము చేయుట, కుట్ర, చాడీలు చెప్పుట, అన్యాయము, లంచగొండుతనం, డాంబికము, ఆశ, లోభము, ఒకరిని నష్టపెట్టు, ద్వేషబుద్ధి కలిగియుండుట, పరస్త్రీని వ్యామోహపు దృష్టితో చూచుట మరియు ఇటువంటి లక్షణ ములుగల వారితో స్నేహము చేయుట ఇవన్నీ ఒకనికున్నట్లైతే వాడు వీటిని విడిచిపెట్టి వాటి నిమిత్తము ప్రభువు యొద్ద ఉపవాసముండి కన్నీటితో ఒప్పుకొని మరెన్నడును వాటి విషయమై కనీసం ఆలోచింపక సమయం దొరుకునప్పు డెల్ల బైబిలు అను పరిశుద్ధ గ్రంథమును చదువుచు వాటియందు గల మర్మములు అర్థము చేసుకొనుటకు దైవాత్మ జ్ఞానము అనుగ్రహించునట్లు ప్రభువు సన్నిధిలో ప్రార్థన చేయుచు వుండవలెను. ధూప, దీపనైవేద్యములతో యేసుప్రభువును ఆరాధింప పనిలేదు. యేసుప్రభువు పరిశుద్ధాత్మంతుడు (ఆత్మ స్వరూపియై సంచారము చేయుచున్న త్రియేక దేవుడు) ఆయన లోనే త్రిత్వమున్నది. ఈ త్రిత్వ సంబంధమైన విషయములు మీరు తెలుసుకొన గోరినటులైనచో రేపు మీరు సభ జరుగు స్థలమునకు వచ్చి వినగలరు. రేపు నేను ఈ అంశముపైనే ప్రసంగించుదును. త్రిత్వము అనే అంశముపై హైందవ ధర్మ శాస్త్రములోగల కొన్ని విషయములను బైబిలు పరిశుద్ధ గ్రంథమందున్నగల కొన్ని విషయములు సేకరించి కరపత్రము ఒకటి ముద్రించుటకు ప్రార్థించుచున్నాను. అది జరిగిన పిమ్మట మీకు కొన్ని పత్రములను పంపుదును. ఇప్పుడు మీరు నన్నిట్లడగ గలరు. అయ్యా, మీరు చెప్పినవన్నీ చాలా బాగు న్నాయి. కాని ఈ విధమైన లక్షణములును, గుణములునుగల క్రైస్తవులు లేరా? మీరు యేసును చూడాలి గాని క్రైస్తవులను కాదు. ఆ విధమైన క్రైస్తవులకు నేనేమంటా నంటే వేషధారులు లేక సున్నము కొట్టిన సమాధులు. ఈ మాటలు యేసుప్రభువు స్వయంగా అటువంటి ప్రజలతో పలికెను. మీ మాదిరిగా నేను కూడా క్రైస్తవులను చూచి యుంటే యేసుప్రభువును నా జీవితములో స్వీకరించుటకు బదులు తృణీకరించి యుండేవాడను. నాకు దర్శనమిచ్చి మాట్లాడి విమోచించినది.

# యజ్ఞము



పండిత సి.హెచ్. ఫ్రాన్సిస్

**పాతనిబంధనలోని ప్రవచనములు - క్రొత్త నిబంధనలో వాటి నెరవేర్పు :**

3. మన యతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచ బడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది (యెషయా 53:5).

అందుకు ప్రజలందరు - వాని (యేసు) రక్తము మా మీదను మా పిల్లల మీదను ఉండుగాకనిరి. అప్పుడు పిలాతు, యేసును కొరడాలతో కొట్టించి సిలువ వేయనప్ప గించెను (మత్తయి 27:25,26).

4. వారు నా చేతులను నా పాదములను పొడిచియున్నారు (కీర్తనలు 22:16).

వారు క్రీస్తును సిలువ వేసిరి. అనగా ఆయన చేతులలో, కాళ్ళలో మేకులు దిగగొట్టిరి (లూకా 23:33).

5. నా వస్త్రములను వారు పంచుకొనుచున్నారు. నా అంగీ కొరకు చీట్లు వేయుచున్నారు (కీర్తనలు 22:18).

సైనికులు యేసును సిలువ వేసిన తరువాత ఆయన వస్త్రములను పంచుకొనిరి. ఆయన అంగీ కుట్టు లేక పైనుండి నేయబడినది గనుక దాని చింపక దాని కొరకు చీట్లు వేసిరి (యోహాను 19:23,24).

6. నా శ్రమను నా దురవస్థను నేను త్రాగిన మాచిపత్రిని చేదును జ్ఞాపకము చేసికొనుము (విలాప.3:19).

...యేసు ఎరిగి, లేఖనము నెరవేరునట్లు నేను దప్పి గొనుచున్నాననెను... వారు ఒక స్పంజీ చిరకతో నింపి, హిస్సోపు పుడకకు తగిలించి ఆయన నోటికి అందించిరి. యేసు ఆ చిరకను పుచ్చుకొని సమాప్తమైనదని చెప్పెను (యోహాను 19:28-30).

7. పస్కా పశువును గూర్చి 'దానిలో ఒక్క యెముకైనను మీరు విరువకూడదు' (నిర్గమ.12:46).

వారు యేసునొద్దకు వచ్చి... ఆయన కాళ్ళు విరుగ గొట్టలేదు... అతని ఎముకలలో ఒకటైనను విరుగబడదు అను లేఖనము నెరవేరునట్లు ఇది జరిగెను (యోహాను 19:33,36).

8. నా దేవా! నా దేవా! నీవు నన్నేల విడనాడితివి (కీర్తనలు 22:1).

ఇంచుమించు మూడు గంటలప్పుడు యేసు - ఏలీ ఏలీ లామా సబక్తానీ అని బిగ్గరగా కేకవేసెను. ఆ మాటకు నా దేవా! నా దేవా! నన్నెందుకు చెయ్యి విడచితివి? (విడనా డితివి) అని అర్థము (మత్తయి 27:46).

9. అతడు తనను తానే అపరాధ పరిహారార్థ బలిచేయగా అతని సంతానము చూచును (యెషయా 53:10).

సమాధులు తెరువబడెను; చనిపోయిన అనేకమంది పరిశుద్ధుల శరీరములు లేచెను. వారు సమాధులలో నుండి బయటికి వచ్చి అనేకులకు అగుపడిరి (మత్తయి 27:53).

10. అతడు మరణమైనప్పుడు భక్తిహీనులతో అతనికి సమాధి నియమింపబడెను. ధనవంతుని యొద్ద అతడు ఉంచబడెను (యెషయా 53:9).

అరిమతయి యోసేపు అను ఒక ధనవంతుడు వచ్చి పిలాతునొద్దకు వెళ్ళి యేసు దేహమును అడిగి తీసుకొని శుభ్రమైన నారబట్టలతో చుట్టి క్రొత్త సమాధిలో దానిని వుంచెను (మత్తయి 27:57-60).

11. అన్యాయపు తీర్పు ఆయనకు తీర్చబడెను (యెషయా 53:8).

గవర్నరగు పిలాతు ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని మీరే చూచుకొనుడని చెప్పెను (మత్తయి 27:24).

12. వారు తాము పొడిచిన వాని మీద దృష్టియుంచి (రెండవ రాకడలో)... అతని విషయమై దుఃఖించుచు ప్రలాపింతురు (జెకర్యా 12:10).

సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను. వెంటనే రక్తమును నీళ్లును కారెను (యోహాను 19:34-37).

పై పంద్రెండు ప్రవచనములు ఒకదానివెంట నొకటి క్రీస్తు సిలువ వేయబడినప్పుడు నెరవేరెను. ఎవరైనను 12 నంబరులుగల అట్టముక్కలను కలిపివేసి సంచిలో వుంచి ఒక బాలునిచేత తీయించినచో అవి వరుసక్రమము తప్పక బయ టికి తీయబడజాలవు. 1,2,3 నంబరులుగల అట్టముక్కలు ఒకవేళ వరుసగా వచ్చినను తక్కినవి రాజాలవు. ఎన్నోవందల సంవత్సరముల క్రిందట ఆయా ప్రదేశములలో ఆయా

కాలములందు నివసించిన దీర్ఘదర్శులగు ప్రవక్తలు వచించిన ప్రవచనములు క్రీస్తుపట్ల ఉదయము నుండి సాయంకాలము లోపల ఒకదానివెంటనొకటి క్రమము తప్పక నెరవేరుటనుబట్టి నిజముగా అవి దేవోక్తులైయున్న వనియు, అవి వ్రాయించిన వాడు దేవుడేయనియు నమ్మ గలము. యెహోవా దేవుని వాక్కు యిర్మీయాకు ప్రత్యక్షమై- నేను నీతో చెప్పిన మాటలన్నిటిని ఒక పుస్తకములో వ్రాయించు కొనుము అని చెప్పెను (యిర్మీయా 30:1-3) మరియు 'ఒకడు తన ఊహనుబట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్చనుబట్టి కలుగులేదు, గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని సహాయముచేత పలికిరి' (2పేతురు 1:20,21).

క్రీస్తు పాప ప్రాయశ్చిత్తార్థ యజ్ఞము చేయగానే ప్రకృతి ఆయన రక్షకుడైన సృష్టికర్తయైయున్నాడని సాక్ష్యమిచ్చుట గమనార్హము. 'అప్పుడు రమారమి మధ్యాహ్నమాయెను. అది మొదలుకొని మూడు గంటల వరకు ఆ దేశమంతటి మీద చీకటి కమ్మెను; సూర్యుడు అదృశ్యుడాయెను. గర్భాలయపు తెర నడిమికి చినిగెను (లూకా 23:44). మరియు భూమి వణకెను; బండలు బ్రద్దలాయెను; సమాధులు తెరువబడెను. నిద్రించిన అనేకమంది పరిశుద్ధుల శరీరములు లేచెను. శతాధిపతియు అతనితో కూడ యేసుకు కావలియున్న వారును భూకంపమును, జరిగిన కార్యములన్నియును చూచి మిక్కిలి భయపడి - నిజముగా ఈయన దేవుని కుమారుడని చెప్పుకొనిరి' (మత్తయి 27:51-54).

'సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెర్రితనముగాని రక్షింప బడుచున్నవారికి దేవుని శక్తి, జ్ఞాని యేమయ్యెను? శాస్త్రి యేమయ్యెను? ఈ లోక జ్ఞానమును దేవుడు వెర్రితనముగా చేసియున్నాడు గదా! దేవుని జ్ఞానాను సారముగా లోకము తన జ్ఞానముచేత దేవుని ఎరుగకుండి నందున సువార్త ప్రకటనయను వెర్రితనముచేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను. క్రీస్తు దేవుని శక్తియును, దేవుని జ్ఞానమునై యున్నాడు' (1కొరింథి. 1:18-24).

'మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ యేసుక్రీస్తు నామముననే మనము రక్షణ పొందవలెనుగాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము' (అపొ. 4:12).

ప॥ కృపయున్ సత్యము రెండనేకమై ధాత్రిన్ మానవాకారమై
ఉపమానోజ్వల దివ్యబోధలన్ ప్రియంబొప్పర బోధించి
పాపపయోరాశిన్ ముసుగుమర్త్యులుగావ జీవమర్పించిలేచి
పవిత్రోన్నత ముక్తి పీఠమున నిల్చెన్ సచిదానందుడై.

ప్రశ్న: అయ్యలారా! రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను?
జవాబు: ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటి వారును రక్షణ పొందుదురు (అపొ. కార్య. 16:30,31).

'మనలను ప్రేమించుచు తన రక్తము వలన మన పాపముల నుండి మనలను విడిపించిన వానికి మహిమయు ప్రభావమును యుగయుగములు కలుగునుగాక! ఆమెన్... ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు; ప్రతినేత్రము ఆయనను చూచును, ఆయనను పొడిచిన వారును చూచెదరు; భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకుందురు; అవును ఆమెన్.

'అల్ఫాయు ఓ మెగయు నేనే. వర్తమాన భూత భవిష్య త్కాలములలో వుండువాడను నేనే అని సర్వాధికారియు దేవుడు నగు ప్రభువు సెలవిచ్చు చున్నాడు' (ప్రకటన 1:6-8).

ప్రియ పాఠకులారా, మనకు మరణము ఎప్పుడు వచ్చునో తెలియదు. గనుక ఇప్పుడే యేసుక్రీస్తును నమ్మి ప్రతివారును ఆత్మరక్షణ పొందుట అవసరమైయున్నది సుమా! తథాస్తు.

### పాఠకులకు గమనిక

ఈ సంవత్సరము (2008) నుండి పత్రిక 32 పేజీలకు పెంచడమైనది. సంవత్సర చందా **150/-** రూపాయలకు పెంచడమైనది. మేము పంపించే పత్రిక 90% మందికి ఉచితంగా వెళ్తుంది. ఈ పత్రిక ఉచితంగా పొందుతున్న వారిలో ఎక్కువ మంది అన్యజనులే. అంటే చందా పంపించే కొద్దిమంది ద్వారానే ఈ పత్రిక నడిపించ బడుతుంది. క్రమం తప్పకుండా చందా పంపే వారు మా సాహిత్య సేవలో మమ్ములను అర్థం చేసుకుని మాతో సహకరిస్తున్నందుకు వారికి మా కృతజ్ఞతలు. చందా పంపదలచిన వారు మా యొక్క బ్యాంక్ (S.B.I.) ఆన్‌లైన్ అకౌంట్ నెం. **10957294362** ద్వారా పంపవచ్చును. కనుక పాఠకులు గమనించ ప్రార్థన.

# శాశ్వత రక్షణ

**(రక్షణ యొక్క శాశ్వత భద్రత)**

మనము క్రీస్తు యేసు సిలువలో కార్చిన రక్తము ద్వారా విమోచించబడి, విలువపెట్టి కొనబడిన దేవుని స్వాస్థ్యము లోనికి పరిశుద్ధాత్మ ద్వారా క్రీస్తులో ముద్రించబడి అనగా భద్రపరచబడి యున్నామని స్పష్టమవుతుంది. కాబట్టి మన రక్షణ శాశ్వతముగా భద్రపరచబడి యున్నదని అర్థమవు తుంది (1కొరిం.6:20, ఎఫెసి.1:13,14). పూర్వకాలంలో 'ముద్ర' చట్ట సంబంధమైన అధికారమును, యాజమాన్య మును తెలియజేసేది. ఒక రాజు తాకీదు మీద తన ముద్ర వేశాడు అంటే అది రాజుగారికి చెందినది (స్వాస్థ్యము) అని అర్థము (ఎస్తేరు 3:12; యిర్మీ.32:11). కనుక క్రీస్తునందు విశ్వసించినవారు, వారిలో నివసించుచు ఎప్పుడు వారిని వీడని పరిశుద్ధాత్మ అనే ముద్ర వలన దేవుని బిడ్డలుగా (స్వాస్థ్య ముగా) నిర్ధారింపబడుచున్నారు (యోహాను 14:16; రోమా 8:16,23; 2కొరింథి.1:22, 1యోహా.3:24). మనము ప్రభువునందు ఆత్మలో ఏకమై వున్నాము (1కొరింథి. 6:11). మనలోని పరిశుద్ధాత్మయే మనము దేవుని సొత్తు అని చెప్పుటకు ఆయన ముద్రయైయున్నది (1కొరింథీ. 6:19,20).

ఈ మహిమకరమైన వాక్యభాగము ఎఫెసి.1:3-23 చదివితే మనకు బయలుపడే సత్యాలు, క్రీస్తులో మనకు అనుగ్రహింపబడిన ఆశీర్వాదములు ఏవనగా-

1. ఆత్మీయమైన ప్రతి మంచి ఆశీర్వాదము
2. జగత్ పునాది వేయకముందే క్రీస్తులో మనము ఏర్పరచబడుట.
3. కుమారత్వమునకు ముందుగా నిర్ణయించబడుట
4. పాప క్షమాపణ

5. సమస్త కార్యములు క్రీస్తునందు ఏకముగా సమకూర్చ బడి, దేవుడు సిద్ధపరచిన స్వాస్థ్యమును మనము పొందుట అనునది జగత్ పునాది వేయబడకముందే నిర్ణ యించబడుట.

6. ఆయన తన వాగ్దానము చొప్పున పరిశుద్ధాత్మలో మనలను ముద్రించుట. ఆఖరుగా సమస్తము నింపుచున్న వాని శరీరములోని భాగమును సంపూర్ణతకు మనము మార్చబడుట. పూర్తి విమోచన అనగా జీవాత్మ సంపూర్ణ రూపాంతరము మరియు శరీరము మహిమ శరీరముగా పునరుత్థానము పొందుట (ఎఫెసి.1:22,23). ఆయన కరుణగల హస్తములలో ఎంత ప్రేమ, ఎంత కృప, ఎంత దయ, ఎంత భద్రత వున్నదో చూడండి. చెప్పనశక్యముకాని ఈ ఆశీర్వాదములన్నీ 'నేను కార్యము చేయగా త్రిప్పివేయగల వాడెవడు?' అని చెప్పిన మహా దేవుడు చేసిన కార్యములు కనుక ఎవ్వరూ వీటిని ఛేదించలేరు. నిజమైన విశ్వాసి ఎప్పటికి రక్షణను పోగొట్టుకొనడు. ప్రియులారా దేవుడు మన నిజమైన తండ్రి. ఆయన నామములో క్రీస్తు యేసునందు విశ్వసించిన వారందరూ దేవుని వలన జన్మించిన వారే. ఈ జన్మ మనుష్యే చ్ఛల వలననైనను, శరీర కోర్కెల వలననైనను కలిగినది కాదు. మహాదేవుడు తన సంకల్పము చొప్పుననే ఈ కార్యము చేసియున్నాడు (యోహాను 1:12,13; యాకోబు 1:18; 1పేతురు 1:12). 'దేవుడే మనలను తిరిగి జన్మింపజేసెను' అనే బలమైన మాటను పేతురు తన పత్రికలో (1పేతురు 1:3) సెలవిచ్చారు. ఈ లోకపు తల్లిదండ్రులకు లోకరీతిగా జన్మించినవాడు అసలు పుట్టనే లేదు అని చెప్తే ఎంత హాస్యాస్ప దంగా వుంటుంది? దేవుడు తన సంకల్పము చొప్పున తిరిగి జన్మించినవారు దేవుని బిడ్డలు కాదంటే కూడ అలానే వుంటుంది. దేవుని బిడ్డలు నశింపరు.

బిడ్డ యొక్క బాధ్యతలేని అక్రమమైన నడవడిక వల్ల అతనికి రావలసిన హక్కులను తండ్రి నిరాకరిస్తాడేమోగాని, తనకు పుట్టిన బిడ్డను (కుమారత్వాన్ని) కాదనలేడు కదా. తన చిత్తానుసారముగా మనలను తిరిగి జన్మింపజేసిన సర్వ శక్తుని కార్యము ఏ మానవుడు కొట్టివేయలేడు, త్రిప్పి వేయలేడు (యెషయా 43:13). తిరిగి జన్మించుట అనునది మానవుని చిత్తానుసారమగాగాని మానవుని శక్తినిబట్టిగాని జరుగలేదు. ఇకపోతే ఎవరు అంగీకరించెదరో, ఎవరు అన్న విషయం మాత్రం దేవునికి ముందే తెలుసు అన్నది సత్యం. ఈ విషయంలో మానవుడు స్వతంత్రుడు. అంగీకరించటం, అంగీ కరించకపోవటం మానవుని ఇష్టం (1థెస్స.1:6-9, 2:13; మత్త.2:37; యోహా.5:39,40). ఏది ఉత్తమమో మనకు తెలియజేయబడింది. దేవుడు అనుగ్రహించిన ఈ ధన్యతను పొందవలసిన బాధ్యత మానవునిపై వుందన్న విషయం యోహాను 1:12,13లో చూడగలము. ఎందరు అంగీకరించు దురో వారందరూ ఆయన చిత్తానుసారంగా పుట్టినవారు.

విశ్వసించిన ప్రతివాడు అనగా విశ్వసించిన వారందరూ నశింపక నిత్యజీవము పొందుదురు (యోహాను 3:16).

పరిశుద్ధాత్మ శక్తినిబట్టి నూతన జన్మనొందిన విశ్వాసు లందరు నూతన సృష్టి (2కొరింథీ.5:17). ఈ నూతన జన్మ అనునది క్రీస్తుకు ముందు లేదు. మన మనుష్య ఆత్మ దేవుని ఆత్మ చేత సందింపబడి పునర్జన్మ నొందినపుడు అది నూతన సృష్టి (యోహాను 3:6). కాని పరిశుద్ధాత్మ అనుగ్రహించిన ఈ నూతన జన్మ అను వరమును విశ్వాసముతో ఉపయో గించుకొనే బాధ్యత మాత్రం మానవునిపై వున్నది. దేవుని ఆత్మ అనగా దేవుని బీజము మన ఆత్మలో ప్రవేశించుట ద్వారా మనము తిరిగి జన్మించాము. బీజము అనగా తేజము లేక స్పెర్మ్ (1యోహా. 3:9). 'స్పెర్మ్ అనునది గ్రీకు భాషలోని 'స్పెర్మ' అను మాట నుండి తీయబడినది. దీనినే బీజము లేక విత్తనముగా తర్జుమా చేయబడింది. పురుషుని యొక్క స్పెర్మ్ అనగా బీజము సంతానము కలుగజేస్తుంది. అదే విధంగా దేవుని యొక్క (ఆత్మ యొక్క) స్పెర్మ్ (తేజము) మానవుని ఆత్మలో ప్రవేశించి దైవత్వాన్ని కలుగజేస్తుంది. ఈ దేవుని తేజమే మన రక్షణలో, దేవునినే మనలోనికి తీసుకు వస్తుందని గట్టిగా చెప్పబడింది. త్రిత్వము (తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ)లో ఏకత్వమైయున్న దేవుని ఎరుగుటయే నిత్య జీవము (యోహాను 17:3). యేసుచేత ప్రేమించబడిన శిష్యుడు యోహాను ఆ త్రిత్వములో నుండి వచ్చిన వ్యక్తిని అనగా తండ్రి దగ్గర నుండి వచ్చి భూమి మీద ప్రత్యక్షమైన ఆ జీవమును, తానును తనతో వున్నవారును కన్నులారా చూచి, చేతులతో తాకి, చెవులతో విని కనుగొన్నట్లుగా 1యోహాను 1:2లో తెలియజేశాడు.

ఆయన ప్రత్యక్ష సాక్షి కనుక ఆ సాక్ష్యము సత్యము. యోహాను 14:6లో యేసు నేనే జీవము అని సెలవిచ్చాడు. 1యోహాను 5:20లో ఆయన (యేసుక్రీస్తు) నిజమైన దేవుడు నిత్యమైయున్నాడని (ప్రత్యక్షసాక్షి) వ్రాశాడు. హెబ్రీ.9:14లో ఆత్మను నిత్యుడగు ఆత్మ అని సంబోధించబడింది. యోహాను 17:3లో సత్యమూర్తి అయిన దేవుని ఆయన పంపిన యేసుని ఎరుగుటయే నిత్యజీవమని ఆయన సెలవిచ్చాడు. కనుక మూర్తీ భవించిన దేవుని ఎరుగుటయే నిత్యజీవము. ఉదాహరణకు ఏ వ్యక్తి అయినా ఆత్మ రూపముగా నీలో ప్రవేశిస్తే (పరకాయ ప్రవేశం) అతని ఆత్మ నీలో వుండి నిన్ను అతనివలె ప్రవర్తిం పజేస్తుంది. అదే విధంగా దేవుని ఆత్మ మనలో వుంటే ఆ ఆత్మే మనలను ఆయన కిష్టులుగా నడిపిస్తుంది. ఆయన ఆత్మ లేకపోతే మనము ఆయన వారము కాము రోమా 8:9 ఆయన ఆత్మ నశించునది మనము నశించువారము కాము. సత్య మూర్తి అయిన పరిశుద్ధాత్ముడు మానవ ఆత్మలో ప్రవేశించుటే నిత్య జీవము. మన ఆత్మతో పరిశుద్ధాత్ముని అతి ప్రధానమైన ఈ సజీవ సహవాసంతో మనం ప్రభువుతో ఏకాత్మ గలవారమై యున్నాము (1కొరింథీ.6:17). ఈ కలయికలో అతి ముఖ్య మైనది బీజము దేవుని బీజము. ఇది అక్షయ బీజము కనుక నాశనము కానిది. నిరంతరము జీవించునది. నిరంతరముగా నిలిచియుండునదైన దేవుని వాక్యమే దీని ఉనికి (1పేతురు 1:23).

నిజముగా రక్షింపబడిన అనగా తిరిగి జన్మించిన వ్యక్తి తప్పిపోగలడు (రక్షణను పోగొట్టుకొనగలడు) అని నీవన్నచో దేవుని బీజము అనగా దేవుని జీవము నశించిపోవునది అని చెప్పుచున్నావన్న మాట. ఇది ఎంత అవివేకము? మానవ కుటుంబంలో పుట్టిన శిశువు తండ్రిని గుర్తించి అబ్బా, నాయన అని పిలుస్తాడు. దేవుని మూలముగా పుట్టిన కుమారునిగా నీకు తండ్రి ఎవరు? నీ ఆత్మయందు కుమారత్వపు ఆత్మ పొంది దేవుని అబ్బా, తండ్రి అని పిలుచుచున్నావు (రోమా 8:14,15). అవును నీలో వుంటున్న క్రీస్తు సైతం తండ్రీ అని మొరపెట్టుచున్నాడు. మనలో నివశించు దేవుని ఆత్మ మనము దేవుని పిల్లలమని మన ఆత్మతో కూడా సాక్ష్య మిచ్చుచున్నాడు (రోమా 8:16). ఈ రక్షణ పూర్తిగా ఉచితము.

మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు దేవుని వలననే. ఇది క్రియల వలన కలిగినది కాదు. కనుక ఎవడును అతిశయపడ వీలులేదు అని పౌలు భక్తుడు ఎఫెసీ.2:8-10లో చెప్పుచున్నాడు. దీనిని మనము ఎన్నోసార్లు చదువుకున్నాం. 8వ వచనంలో 'రక్షింపబడియున్నారు' అనే వాక్యము గ్రీకుభాషలో ప్రారంభదశలోని మన రక్షణకు శాశ్వత కాలము కొనసాగే ప్రభావం వుంటుందని చెప్పుచున్నది. మన పతనావస్తకు దాని క్రియలకు, తిరిగి జన్మించబడి నూతన సృష్టిగా చేయబడిన నూతనజన్మకు ఏ విధమైన సంబంధం లేదు. క్రీస్తు మాత్రమే మన రక్షణకు కారకుడై యున్నాడు. ప్రపంచంలో ఏ వ్యక్తి కూడా క్రియల వలన రక్షణను సంపా దించుకొనలేదు (రోమా 4:4,5). క్రియల మూలమున రక్షణ సంపాదించుకొనగలిగితే కృప వలన ప్రయోజనం ఏమి ఉన్నది? (రోమా 11:16).

సీరియల్

# మహా యజ్ఞమ్

5

యేసు లాజరును మృతులలో నుండి లేపుటకు ముందు, ఆయన ప్రత్యక్షంగా మార్తతో 'యేసు, పునరుత్థాన మును, జీవమును నేనే. నాయందు విశ్వాసముంచువాడు చనిపోయి ననూ బ్రతుకును. బ్రతికి నాయందు విశ్వాస ముంచు ప్రతివాడును ఎన్నటికీ చనిపోడు' (యోహా. 11:25). ఈ యేసుక్రీస్తు ఉపదేశాన్ని యూదులు వ్యతిరేకించి ప్రశ్నించారు. దయ్యంపట్టిన సమరయుని పరిస్థితి ఏమి? అన్నారు. వారికి యేసు జవాబు 'నా మాటలు గైకొనిన వాడెన్నడును మరణం పొందదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నా' ననెను. అందుకు యూదులు ఆశ్చర్యపడినారు. నీవు దయ్యం పట్టిన వాడవని తెలుస్తోంది. అబ్రాహాము, ప్రవక్తలూ, చనిపోయారు. అయి ననూ, 'ఒకడు నా మాటను గైకొనిన యెడల ఎన్నటికీ మరణం రుచి చూడడని' నీవు చెప్పుచున్నావు. మన తండ్రియైన అబ్రాహాము చనిపోయెను గదా! నీవు అతనికన్నా గొప్పవాడవా? ప్రవక్తలూ చనిపోయారు. నిన్ను నీవెవడవని చెప్పుకొనుచున్నావని ఆయనను అడిగిరి'. అందుకు యేసు నన్ను నేనే మహిమ పరచుకొనిన యెడల, నా మహిమ వట్టిది. మా దేవుడని మీరెవరిని గూర్చి చెప్పుచున్నారో, ఆ నా తండ్రియే నన్ను మహిమపరచుచున్నాడు. మీ తండ్రియైన అబ్రాహాము 'నా దినము చూతునని మిగుల ఆనందించెను. అది చూచి సంతోషించెను' అనెను. అందుకు యూదులు 'నీకింకను ఏబది సంవత్సరములైనను లేవే నీవు అబ్రాహామును చూచితివా' అని ఆయనను అడుగగా, యేసు 'అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నా'ననెను (యోహా. 8:52-58).

వారి యెదుటే దేవుని మహాత్మ్యం, మానవాకృతిలో వెల్లడింపబడినప్పటికీ, వారిలో చాలమంది ఆ పురుషుని విశ్వసింప ఇచ్చగించలేదు. సత్యము విషయంలో వారి వైఖరి సరిగా లేనందు వలన. అనేకమంది యూదా జనుల ముందు యేసు లాజరును సమాధి నుండి లేపినప్పుడు శాశ్వత జీవప్రదాత అనే వాక్యము సత్యము కాలేదా? మృతులలో నుండి యేసుచే లేపబడిన లాజరును వారు చూశారు. యేసును విశ్వసించడానికి బదులు, లాజరును కూడా చంపేయాలని పన్నాగం పన్నారు (యోహా. 12:10). వారు సత్యాన్వేషకులు కానందున సత్యాన్ని నమ్మలేకపోయారు. ఆసక్తితో సత్యాన్ని అన్వేషించే వారి నిమిత్తం, దేవసత్యమే, మానవరూపంలో భూమికి ఏతెంచెను. 'నేనే సత్యము', అని యేసు తెలిపాడు (యోహా. 14:6).

పిలాతు 'నీవు రాజువా?' అని ఆయనను అడుగగా యేసు, నీవన్నట్లు నేను రాజునే. సత్యమును గూర్చి సాక్ష్యమి చ్చుటకు నేను పుట్టితిని. ఇందు నిమిత్తమే ఈ లోకమునకు వచ్చితిని. సత్య సంబంధియైన ప్రతివాడును నా మాట వినును' (యోహా. 18:37). పురుషావతారుడు, శాశ్వతుడు అని వివరించే పురుషసూక్తలో ఈ సత్యాన్ని మనం చూడవచ్చు. యేసులో ఈ సత్యం సంపూర్ణంగా నెరవేర్చబడింది. లెక్కలేనంత మంది ప్రజలకు యేసు తన ప్రాణమునర్పించి, ఈ సత్యాన్ని స్థాపించాడు. ఆయన స్వపరిత్యాగపరమైన ప్రాణార్పణం. అద్భుతమైన పునరుత్థానం ద్వారా ఈ సత్యము నెరవేర్చబడింది. పురుషసూక్తలో నరప్రాణార్పణ వివరణ గురించి మరో రెండు శ్లోకాలు వరుసక్రమంలో చూద్దాము.

'ఏతా వానస్య మహిమ - అతొ<br>
జ్యాయాంస్కొ పురుష<br>
పాదొ - అశ్య, విశ్వభూతాని<br>
త్రైపాదశ్యామిత్రం దివి'<br>
'త్రైపదూర్ధ్వ ఉదైత్ పురుష<br>
పాదై అస్యేహా భావత్ పునః<br>
తతొ విశ్వాన్వై క్రామత్<br>
శాసనానసనె అభి'

**భావం :** ఈ సృష్టి ఆ పురుషుని మహిమయే. ఆయన మహత్యం అతి గంభీరమైనది. అయినా ఈ సృజనం కంటే ఆయన అధికుడు. ఆ పురుషయందలి నాల్గవ వంతు ఈ ప్రపంచంలో వుంది. మిగిలిన మూడు వంతులు పరలోకంలో సుస్థిరమై వుంటూ వుంది.

మూడు వంతుల మూర్తిమత్త్వంలో పురుష, స్వయం భవుడుగా పరమంలో అమరి వున్నాడు. ఆయనలోని నాల్గవ వంతు ఇహంలో జన్మించాడు. మహిమాన్వితుడైన ఆయన

మూర్తి మత్త్వంలో నాల్గవభాగం జీవమై, ఆయన అన్ని ప్రాణులలో వ్యాపించియున్నాడు.

మహా దేవుని మహాత్త్వంలో ఒక భాగం మాత్రమే రూపాంతరం పొందింది. ఆయనలోని మూడు భాగాలు పరమండలంలోనే నివసిస్తున్నాయి. అని శ్లోకభావం. రెండవ శ్లోకార్థం కూడా అదేనని గ్రహించగలం. 'పురుష, తనకు తానే తనలోని మూడు భాగాలతో పరమండలంలో ప్రవేశించాడు అని వుంది' – మానవుడుగా భూమికి దేవుడు వచ్చినపుడు, ఆయనే దశాంగుళ స్థితికి తగ్గించుకున్నాడు. దీన్ని మనం ప్రధమ సూక్తలో తెలుసుకుంటాం.

## పురుషోత్తమా... క్రీస్తునాథా!

పరమాత్మకుగల అశేషనామాల్లో, పురుషోత్తమనామం అగ్రగణ్యం. ఈ నామం ద్వారా, సర్వేశుని సత్యస్వరూపం, పరతత్త్వం, శ్రుతి, స్మృత్యాదులు, అద్భుతంగా వెల్లడి అయి మనకు సత్యదృష్టి సంప్రాప్తిస్తుంది. దేవదేవుని దివ్యవైభవాన్ని వర్ణించే వేదసారమైన పురుష సూక్తం, చతుర్వేదాలను, అలంకరించి, బహుప్రాచుర్యం పొందింది. ఈ విశ్వమంతా, అవిరాట్పురుషుని వైభవమే – పురుషసూక్తం (3)లో 'ఏతావా నస్య మహిమా' అనే ప్రస్తుతి వుంది. ఈ విశ్వమంతా ఆ పరమాత్ముని ఒక్కపాదం మాత్రమేనని, మిలిగిన మూడు పాదాలు, విశ్వాన్ని అధిగమించి, ఊర్ధ్వంగా వ్యాపించాయని, ఈ సూక్తం వక్కాణిస్తుంది.

శరీరం అనే పురంలో నివసించడం వలనగాని, యావత్ విశ్వాన్ని తన శక్తితో పూర్తిగా నింపివుండడం వలనగాని, ఆత్మను, పురుషుడంటారని, కఠోపనిషత్తు (4–13) ప్రకటి స్తుంది. జగత్తులో అన్నింటినీ నింపి, అంతటా అన్నీ తానై వుండటం వల్ల పురుషుడంటారని, అన్నిటికీ కారణ కార్యమైన వాడు, ఉత్పత్తి, సంరక్షణలకు స్థానమైనవాడు అయిన పర మాత్మను పురుషోత్తముడంటారని 'పూరణాత్ సదనాచ్చాపితతో అసౌపురషోత్తమః' అంటూ మహాభారతం (ఉ.ప.70–11) వివరిస్తుంది.

భూలోకంలో పురుషులు మూడు విధాలని, శ్వేతాశ్వత్త రోపనిషత్తు (1–10) – భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగం (15,16,17) తెలియజేశాయి.

1. క్షరపురుషుడు: అంటే అశాశ్వతమైన ప్రాణులదేహం లేదా క్షేత్రంగలవాడు. (సామాన్య మానవులమైన మనం).
2. అక్షర పురుషుడు: అంటే నాశంలేని, ఆత్మ తాలూకు ప్రతిబింబరూపుడైన జీవుడు, లేదా క్షేత్రజ్ఞుడు (దేవాంశుడు).
3. ఉత్తమ పురుషుడు: అంటే క్షర, అక్షరలను ప్రకాశింప జేసే బింబరూపుడు, నాశరహితుడైన సర్వశ్రేష్ఠుడు, పరమాత్మ లేదా పురుషోత్తముడు (సాక్షాత్తు పరంధాముడే).

అక్షర పురుషుడు, పురుషోత్తముడూ ఇద్దరూ నశించని వారే. అయినా వారి మధ్య తేడాలున్నాయి. అక్షరుడు : అల్ప శక్తిమంతుడు, అల్పజ్ఞుడు, నియమితుడయ్యేవాడు.

పురుషోత్తముడు : సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు, నియామకుడు.

భగవానుడు అక్షరుని కంటే ఉత్తముడే కాని అతీతుడు కాదు. కారణం భగవంతుని అంశమే అక్షరుడు అవటంవల్ల అతడు కూడా సనాతనుడే, శాశ్వతుడే.

పురుషోత్తముడు ముల్లోకాల్లో ప్రవేశించి, అందరినీ భరించి, పోషించి పరిపాలిస్తున్నారు. ఆయన పృథ్విలో ప్రవేశించి అది పడిపోకుండా భరిస్తాడని 'యేస ద్యౌరుగ్రా పృధివీచదృథా' అని తైత్తరీయ సంహిత (4–18) తెలుపు తుంది. ఆయన సమస్త ప్రాణులను భరిస్తూ చంద్రరూపంలో ఓషధుల ద్వారా పోషిస్తున్నాడని భగవద్గీత చెబుతుంది. అందుకే లోకంలోను వేదంలోను పురుషోత్తముడు సుప్రసిద్ధు డయ్యాడని (లోకేవేదేచ ప్రథితః పురుషోత్తమ) అంటూ భగవద్గీత (15–18) ప్రస్తుతిస్తోంది.

ఈ పురుషోత్తమ సంక్షిప్త వివరణ నుండి, వెలువడే సత్యం సులభగ్రాహ్యం. ప్రపంచ ప్రజాళి రక్షణార్థం నియామ కునిచే నియమితుడైన పరమ పురుష యేసుక్రీస్తు, సనాతనుడు, శాశ్వతుడు, సాక్షాత్తు భగవదాంశుడే. ఉత్తమ పురుషుని ప్రత్యక్ష అక్షరుడై, 'పురుషోత్తమా – క్రీస్తునాథా' అని ఇహపరాలలో ప్రశంశనీయుడయ్యాడు.

పరిశుద్ధ పౌలు ఫిలిప్పీ పత్రికలో (బైబిల్లో) వ్రాసిన విషయం చూద్దాం. 'క్రీస్తు యేసు దేవుని స్వరూపము కలిగిన వాడై దేవునితో సమానముగ వుండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచలేదు కాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని తనకు తానే రిక్తునిగా చేసుకొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి సిలువ మరణం పొందునంతగా, విధేయతతో తనను తాను తగ్గించుకొనెను (ఫిలి.2:6–8). కనుపించని దేవుని స్వరూపమందు యేసుక్రీస్తు వున్నప్పటికీ ఆయన దేవుని యొక్క మర్మమై ఉన్నాడు. పరిశుద్ధ పౌలు ఈ మర్మాన్ని ప్రస్తావిస్తు న్నాడు. 'బుద్ధి జ్ఞానములు సర్వసంపదలు క్రీస్తు యందే గుప్తములై ఉన్నాయి' (కొలస్స.2:3).

# అత్యంత ప్రియమైన అమ్మ

## (దేవుని బలిష్టమైన చేతిలో దీనపాత్ర కీ.శే. శ్రీమతి వై.యస్. జయమ్మ)

శస్త్రచికిత్స అయిన తరువాత క్లిష్టమైన రోజుల్లో మా గ్రామంలోని క్రైస్తవులందరూ మోకాళ్ళ మీద వుండి ఆమె కొరకు ప్రార్థించారు. అది గొప్ప అద్భుతం. ఈ సంఘటన ద్వారా దేవుడు తన మహిమార్థం మా తల్లిని వాడుకున్నాడు. శస్త్రచికిత్స తరువాత దేవుని కృపనుబట్టి మాత్రమే ఆమె ఆరోగ్యవంతురాలైంది.

అమ్మ తన జీవితంలోని ప్రతి అడుగులో యేసుక్రీస్తు ప్రభువును మహిమపరచింది. మా తండ్రి చంపబడిన తరువాత, ఆమె శరీర ఆరోగ్యం క్రమంగా క్షీణించిపోయింది గాని రోజు వెంబడి రోజు ఆమె ఆత్మీయంగా బలపడింది. ఆమె తన భర్తను చంపిన హంతకులను క్షమించింది. వారు శిక్ష పొందుటకు దేవుని హస్తాలకే వారిని అప్పగించింది. 'నీ శత్రువును క్షమించు' అని, 'పగ తీర్చుట నా పని' అని దేవుడు తన వాక్యంలో చెప్పిన మాటలను ఆమె నమ్మింది. ఆమె భక్తి జీవితం అంత గొప్పది.

'శ్రేష్టమైన జీవిత విధానం బైబిలును శ్రేష్టంగా చదువుట వలన వస్తుంది'. మా అమ్మ తన పరలోకపు నివాసానికి వెళ్ళినప్పుడు నా కుమారుడు ఆమె బైబిలును తన దగ్గర భద్రపరుకోవాలని కోరాడు. అది మా తల్లికి ఎంతో విలువైన సంపదగా వుండేది. ఆమె బైబిలు పాతగిలి వుంది. దానిలో చిరిగిపోయి మరల అతికించబడిన పేజీలు చాలా వున్నాయి. మా అమ్మ ఎల్లప్పుడు చదివిన గ్రంథం అందులో చాలా లేఖన భాగాలకు పెన్ను గుర్తులు వున్నాయి.

'ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును' యాకోబు 4:10. 'యెహోవా నిన్ను తలగా నియమించునుగాని తోకగా నియమింపడు. నీవు పైవాడవుగా ఉందువుగాని క్రింది వాడవుగా వుండవు' ద్వితీ.28:13,14. ఈ వచనాలు నా తల్లి జీవితంలో నెరవేరాయి. ఆమె సాధారమైన కాంట్రాక్టరు భార్య స్థాయి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి తల్లి స్థాయి వరకు ఎదిగింది. ఆమె ఎల్లప్పుడు దీనురాలైన తల్లిగానే వుంది. ఆమె మరణం వరకు ఎంతో దీనురాలిగా వుంది కాబట్టి దేవుడు ఆమెను ఎంతో ఉన్నతంగా ఆశీర్వాదించాడు.

యాకోబు 2:17 ప్రకారం 'క్రియలులేని విశ్వాసము మృతము'. మా తల్లి ఈ వాక్యాన్ని నమ్మింది. అందుచేత ప్రజలకు సహాయం చేయుటలో, పేదవారి ఆకలి తీర్చుటలో, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించుటలో, స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలలో ఆమె ఎప్పుడూ నిమగ్నమై వుండేది. నేను వచ్చినప్పుడు ఇంట్లో వుంటానంటేనే నేను పులివెందులకు వస్తానని మా అమ్మతో చెప్తూ వుండేదాన్ని. ఇప్పుడు ఆ మాటలు జ్ఞాపకం వచ్చినప్పుడు నేనెంతో స్వార్థపరురాలనో గ్రహించాను.

మా తల్లి దేవుని రాజ్యం కట్టుటలో చాల వరకు తన ధనవరులను ఖర్చు చేసింది. దేవుని సేవకులకు సహాయం చేయుటలో ఆమె ఎన్నడూ వెనుకాడేది కాదు. ఎంతోమంది దైవసేవకులు ఆమెను దర్శించి, కుటుంబం కొరకు ప్రార్థించి నప్పుడు ఆమె వారిని సత్కరించేది. ఆలయాలు నిర్మించుటకు మరియు పేద సంఘకాపరులకు సహాయం చేయుటకు నా తండ్రికి సిఫారసు చేసేది. 'సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనమై యున్నది. మనమీలోకములోనికి ఏమియు తేలేదు, దీనిలో నుండి ఏమియు తీసికొని పోలేము. కాగా అన్నవస్త్రములు గలవారమైయుండి వాటితో తృప్తిపొంది యుందము' 1తిమో. 6:6-8. 'ఎందుకనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము' 1తిమో.6:10. మా తల్లి ఈ మాటలు హృదయపూర్వకంగా నమ్మింది. వాటికి అను గుణంగానే జీవించింది. ఈ కారణంచేత ధనం కూడగటు ్టకోవాలనే తలంపు ఆమెకు ఎన్నడూ లేదు. ఆమె కోటీశ్వరుని భార్య మరియు ముఖ్యమంత్రి తల్లి అయినప్పటికీ అతి పరిమితమైన ఆభరణాలతో నిరాడంబరమైన వస్త్రాలను ధరించేది. అంతకంటే ఎక్కువగా ఆమె కోరలేదు. ఆమె ఎల్లప్పుడు దేవుని ప్రజలకు యిచ్చుటలో మరియు పేదవారికి సహాయం చేయుటలో తన ధనాన్ని ఖర్చు చేసింది.

### చివరి దినాలు

కీర్తన 82:7లో ఈ విధంగా చదువుతాం. 'అయినను ఇతర మనుష్యులు చనిపోవునట్లు మీరును చనిపోవుదురు. అధికారులలో ఒకడు కూలునట్లు మీరును కూలుదురు'. ఇతరులు మరణించినట్లే క్రైస్తవ విశ్వాసి కూడ మరణిస్తాడు.

రోగం వలన లేక ప్రమాదం వలన లేక యింకా ఏదైనా కారణం వలన మరణించవచ్చు. అయితే క్రైస్తవ విశ్వాసి మరణంలో వున్న తేడా ఏమంటే వారు మరణ సమయంలో కూడ దేవుని మహిమపరుస్తారు.

మా తల్లి మరణం గొప్ప అరుదైన సంఘటన. 1995 సంవత్సరంలో జరిగినట్లే 2006వ సంవత్సరంలో బాత్‌రూంలో పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయింది. వెంటనే వైద్యం నిమిత్తం హైదరాబాద్ తీసుకొని వెళ్ళి అపోలో ఆసుపత్రిలో చేర్చాము. అప్పుడు మా అన్న డా॥ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారు కాంగ్రెసు పార్టీ సర్వసభ్య సమావేశ (ప్లీనరీ) కార్యక్రమాలతో తలమునకలై వున్నారు. ఆయనకు తీరిక లేని పనులు వున్నప్పటికీ అమ్మను చూచుకొనుటకు ప్రాముఖ్యత నిచ్చి, అనేకమార్లు ఆసుపత్రికి వచ్చి ఆమెను దర్శించారు. అప్పుడు ముఖ్యమంత్రి భార్య శ్రీమతి విజయలక్ష్మి ఆసుపత్రిలో ప్రార్థనలు నిర్వహించింది. అపోలో ఆసుపత్రి చరిత్రలో అటువంటి విశ్వాస ప్రార్థనలు ప్రజలు ఎన్నడూ చూడలేదు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో కోమాలో వున్న మా అమ్మ కోలుకొనుటకు ఆంధ్రప్రదేశ్ అంతటా అనేకులు ప్రార్థనలు చేశారు.

అప్పుడు దేవుడు ప్రతిఒక్కరికీ సహాయం చేశాడు. ఆమె అనారోగ్యం కాంగ్రెసు సర్వసభ్యుల సమావేశానికి ఏ విధమైన ఆటంకం కాలేదు. శ్రీమతి సోనియాగాంధీ, ప్రధానమంత్రి డా॥ మన్మోహన్‌సింగ్ వంటి ప్రముఖులు మా అమ్మను చూచుటకు ఆసుపత్రిని దర్శించారు. ఆమె అనారోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలుసుకునే వారు. వ్యాధి ప్రారంభం నుండి ఆమె మరణించిన తరువాత జరిగిన సమాధి కార్యక్రమం వరకు అన్ని పరిస్థితుల్లో యేసుక్రీస్తు ప్రభువు మహిమపరచబడినాడు. దుఃఖకరమైన ఆమె మరణవార్త వార్తాపత్రికలన్నిటిలో ప్రచురించబడింది. ఆమె భూస్థాపన కార్యక్రమం టెలివిజను ఛానల్స్ అన్నింటిలో ఆంధ్రప్రదేశ్ అంతట ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. యేసుక్రీస్తు ఎంతగానో మహిమపరచ బడినాడు.

మా అమ్మను 25వ తేది జనవరి 2006 సాయంత్రం గం. 4-42 నిమిషాలకు ఆమె 75 ఏళ్ళ ప్రాయంలో దేవుడు తన యొద్దకు పిలుచుకున్నాడు. ఆ మరుసటి రోజు అనగా 26-1-2006 మధ్యాహ్నం గం. 12-30 ని.లకు మా తండ్రిగారైన శ్రీ రాజారెడ్డిగారి సమాధి ప్రక్కనే ఆమె భూస్థాపన జరిగింది. విడిచిపెట్టబడిన కుటుంబాన్ని అనేక మంది బిషప్‌లు, పాస్టర్లు, సువార్తికులు దర్శించి దేవుని వాక్యముతో ఆదరించారు.

ఆమె పరలోక గృహానికి చేరినప్పుడు 'భళా నమ్మకమైన దాసురాలా!' అని దేవుడు ఆమెను అభినందించి వుంటాడు. ఆమె తన జీవితంలో దేవుడిని ఘనపరచింది కాబట్టి ఆమె పిల్లలు గొప్పగా ఆశీర్వదించబడినారు.

## ప్రధానమంత్రి సంతాప సందేశం

గౌ॥ ప్రధానమంత్రి డా॥ మన్మోహన్‌సింగ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారి తల్లి శ్రీమతి వై.ఎస్. జయమ్మ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. "మీ తల్లి శ్రీమతి వై.ఎస్. జయమ్మ మృతి పట్ల నేను చాల వ్యథ చెందాను. ఈ వ్యక్తిగత దుఃఖసమయంలో మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియ జేయుచున్నాను. ఆమె ఆత్మకు శాంతి కలగాలని నేను ప్రార్థిస్తున్నాను".

## మూర్తీభవించిన పరిపూర్ణ మహిళ

ఈ మధ్య ఎ. గేట్స్ మరియు ఎలయిన్ వ్రాసిన 'ది మేజర్ ఆఫ్ వుమెన్' (స్త్రీ యొక్క కొలత) అనే పుస్తకాన్ని చదువుతూ వున్నాను. మార్గనిర్దేశిగా వుండుటకు అవసరమైన 8 ప్రాముఖ్యమైన అంశాలు ఈ పుస్తకంలో ప్రస్తావించారు. మా తల్లిలో ఈ లక్షణాలన్నీ నేను గుర్తించినప్పుడు నమ్మలేక పోయాను మరియు ఆశ్చర్యపోయాను. మా అమ్మ గుణ లక్షణాలు ఏ విధంగా సరిపోతాయో ఒక దాని తరువాత మరొకటి వీటన్నిటిని వివరిస్తాను.

1. సౌందర్యంపై దేవుని దృక్పథం గ్రహించుట
2. దేవుని స్వభావం ప్రతిబింబింపజేయుట
3. సమాధానపరచు వారిగా వుండుట
4. దైవభక్తిని ఇతరులతో పంచుకొనుట
5. తన భర్తను ప్రేమించుట
6. తన పిల్లలను ప్రేమించుట
7. పవిత్ర జీవితం జీవించుట మరియు మంచి కార్యములు చేయుట
8. ఆదర్శ గృహనిర్వాహకత్వం

(సశేషం)

# మదర్ తెరీసా

పాట్నా నుండి తిరిగి కలకత్తాకు చేరుకుంది. డిసెంబరు 8, 1948న తాను ఒంటరిగా కలకత్తా వీధులలో సేవ ఆరంభించిన గొప్పదినము. అప్పటికే ఆమె 20 సం॥లు ఇండియాలో సేవ చేసింది. ఆమె స్కూలులో పని చేస్తున్నప్పుడు తను ప్రపంచంలో అందరికంటే సంతోషమైన వ్యక్తిగా అనుకునేది. కాని ఈనాటి ఈ సేవలో తన సంతోషము ఎన్నో రెట్లు పెరిగింది. రెండు వారాల తరువాత ఆమె ఎక్కడ నుండి ఏమి మొదలుపెట్టాలో నిర్ణయించుకుంది. మోవిజిల్ అనే ముస్లీం మురికివాడలో తన పిలుపులోని సేవను ప్రారంభించాలని నిర్ణయించుకుంది. తన వద్ద వున్న కొన్ని రూపాయలతో ఒక రూమును అద్దెకు తీసుకుంది. ఆ తరువాత తన దగ్గర డబ్బులేదు. కాని దేవుడు ఇస్తాడు. తన భారమంతా దేవునిపైనే. ఆమె పిలుపులోని ప్రారంభాన్ని గమనిస్తే ఎంత చిన్నగా మొదలైందో చూశారా. ఎంతోమంది పేద ప్రజలు ఆమెను వింతగాను, అనుమానంతోను చూశారు. ఎందుకంటే ఒక యూరోపియన్ మహిళ ఆ విధంగా సేవ చేయుటకు ఎందుకు వస్తుంది అని. కొందరైతే ఆమెపై రాళ్ళు వేశారు.

21, డిసెంబరు 1948న మోతీజిల్ ప్రాంతంలోని మురికివాడలో తిరుగుతున్న అయిదుగురు పిల్లల్ని పోగుచేసి వారికి చదువు చెప్పాలని మొదలుపెట్టింది. ఆ బస్తీలోనే ఒక చెట్టుకింద కూర్చోబెట్టి నేలపై మట్టిలో బెంగాలీ అక్షరాల్ని వ్రాసి పిల్లల వ్రేలితో దిద్దించటం మొదలుపెట్టింది. ఆ పిల్లలకు మదర్ తెరీసా వద్ద వున్న ప్రేమను కనుగొని ప్రతిరోజు ఆమె కొరకై ఎదురు చూడటం మొదలుపెట్టారు. ఆమె చెప్పిన మొట్టమొదటి పాఠము ఏమంటే వారికి శుభ్రంగా వుండటం నేర్పించింది. తన స్వహస్తాలతో వాళ్లకు స్నానం చేయించి ఉతికిన బట్టలు వేసింది. ఇక జబ్బులు వారి దగ్గరకు రావు అనే విధంగా వాళ్ళను శుభ్రానికి అలవాటు చేసింది. అది చూసిన అక్కడి ప్రజలు ఆమెకు సహాయం చేయటం మొదలు పెట్టారు. ఒకతను ఒక బల్లతెచ్చి పెట్టాడు. మరొకతను ఒక కుర్చీ తెచ్చిపెట్టాడు. కొందరు ఆమెకు భోజనం పెట్టారు. ఒక వర్తకుని దగ్గరకు వెళ్ళి కొన్ని సబ్బులు దానంగా ఇవ్వాలని అడిగింది. పిల్లలకు పోషక ఆహారం ఇవ్వాలని భిక్షమెత్తింది. కొందరి సహాయంతో ప్రతిరోజూ మధ్యాహ్నం పిల్లలకు పాలు ఇవ్వటం మొదలు పెట్టింది. అనతికాలంలోనే 35మంది పిల్లలు తన స్కూలులో చేరారంటే ఎంత ఆశ్చర్యం. ఒక పారిస్ ప్రీస్ట్ ఫాదర్ వంద రూపాయలు దానం చేశారు. ఆశ్చర్య రీతిగా ఆమె రెండవ స్కూలు మొదలుపెట్టింది. అది విల్‌జాల బస్తీలో 20 మంది పిల్లలతో మొదలైంది. వాళ్ళంతా అక్షరాలు నేర్చుకుని చదువు కుంటున్నారు. ఎందరో స్వచ్ఛందంగా ఆమె సేవలో పాలి భాగస్తులైనారు. కొందరు పెద్దపిల్లలు వచ్చి పిల్లలకు అక్షరాలు నేర్పించేవారు. ఆ విధంగా రెండు స్కూళ్ళలో పిల్లలు ఏభై చొప్పున పెరిగారు. ప్రతిరోజూ పిల్లలు పరిశుభ్రంగా వస్తుంటే మదర్ చూసి ఎంతో సంతోషించేది. ఆ పిల్లలు బూతు మాటలు మాని వేశారు. క్రమశిక్షణతో పెద్దల్ని గౌర వించటం మొదలుపెట్టారు.

భిక్షమెత్తుకొని వచ్చిన డబ్బుతో ఆమె సేవ కొన సాగుతూ వుండగా ఒక ఫాదర్ ఆమెను తీవ్రంగా అవమా నించారు. భిక్షమెత్తుటకు తన వద్దకు రావద్దని, భిక్షగాళ్ళంటే తనకు అసహ్యమని ఆయన తీవ్రంగా మాట్లాడారు. అదే సమయంలో మదర్ తెరీసా ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ దగ్గరకు వెళ్లి తనకు గవర్నమెంటు నుండి సహాయం చేయాలని అభ్యర్ధించింది. భిక్షమెత్తుకోవడం చాలా కష్టమేగాని దాహముగొనిన యేసుప్రభువు కొరకు ఎంత కష్టమైనా చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధమే అని మదర్ తెరిసా వుండేది. "I Thirst" అనే ప్రభువు మాట మదర్ తెరీసాకు ఎంతో ఇష్టమైనవి.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌లో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేయుచున్న శ్రీ యడవల్లి ప్రసాదరావుగారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరుపున బయోకెమికల్స్‌కు సంబంధించిన కాన్ఫరెన్సుకు హాజరగుటకు అమెరికా దేశమునకు వెళ్లియున్నందున వారు వ్రాస్తున్న 'మదర్ తెరీసా' ఈ నెలలో ఒక పేజీ మాత్రమే ముద్రిస్తున్నాము.

మార్గదర్శి

# బ్రదర్ భక్తసింగ్

చివరకు అతడు సిలువ కథను ఆమెకు చెప్పాలని నిర్ణయించుకున్నాడు. యేసుప్రభువు యొక్క సిలువ, భూస్థాపన, పునరుత్థానాన్ని గురించి క్లుప్తంగా ఆమెకు వివరించాడు. కొంతకాలం గడచిపోయింది. ఒకరోజు ఆమె దగ్గర్నుంచి కబురొచ్చింది 'నేను చచ్చిపోతున్నాను, దయచేసి నన్ను చూసి పొండి' అని. ఆ చిత్రకారుడు వెళ్లి మరణశయ్యపై వున్న ఆమె యొక్క ప్రకాశమైన ముఖాన్ని చూశాడు. అప్పుడామె 'అయ్యా! నాకు మీరు రక్షణ మార్గాన్ని చూపించి నందుకు వందనాలు. నా పాపాల్ని ప్రభువు క్షమించాడని నేను నమ్ముతున్నాను. మీ స్టూడియోకి నేను వచ్చి పోయేటప్పుడు సిలువపై వున్న క్రీస్తు పటాన్ని గురించి అడిగినప్పుడు, మీరు క్రీస్తుని గురించి నాకు చెప్పగా, నేను క్రీస్తుని నా సొంత రక్షకునిగా అంగీకరించాను. మీ వలన నాకు రక్షణ దొరికింది' అని చెప్పి ప్రాణాలు విడిచింది.

ఎన్నో ఏండ్లుగా ఆ చిత్రపటం తన స్టూడియోలో వుంది కాని అతడు దాన్ని గ్రహించలేకపోయాడు. అయితే ఇప్పుడు అతనిలో పశ్చాత్తాపం కలిగింది. తన పాపాలు కొరకు ప్రభువు మరణించాడని నమ్మి వందనాలు చెల్లించాడు. తరువాత సిలువపై వున్న యేసు చిత్రాన్ని ఇంకొకటి చాలా రోజులు శ్రమించి బహుచక్కగా చిత్రించి దాని అడుగున 'ఇదంతా నీ కొరకే చేశాను. నా కొరకు నీవేమి చేశావు' అని రాశాడు. కొంతకాలానికి చిత్రకారుడు మరణించాడు. ఒకసారి బెర్లిన్ నగరంలో వస్తు ప్రదర్శనశాల్లో ఈ చిత్రపటాన్ని వుంచారు. కౌంటు జింజెండార్ఫ్ అనే ఒక జర్మని ధనికుడు ప్రభువు చిత్రాన్ని ఒకటి తన ఇంట్లో వుంచుకోవాలని తలంచి కొనడానికి వచ్చాడు. అతడు మాటిమాటికి ఆ పటం అడుగున వున్న 'ఇదంతా నీకొరకే నేను చేశాను. నా కొరకు నువ్వు ఏమి చేశావు' అనే మాటలు చూడడంవల్ల ఆ మాటలు అతడి హృదయాన్ని తాకినాయి. క్రీస్తు పద్ద శ్రమలు, సిలువ మరణం అతన్ని కదిలించాయి. అప్పుడు అతడి పాపాలు అతడి కళ్ళముందుకు వచ్చాయి. అప్పుడు 'ఆయన నా కొరకు మరణించాడు' అని పెద్దగా అరిచి ఏడ్చాడు. కొన్ని గంటల సమయం దొర్లింది. అతని హృదయంలో క్రీస్తు ప్రేమ పారింది. చిత్రాన్ని కొనుక్కొని ఇంటికి వెళ్ళాడు. తరువాత అతడు తన ఆస్తంతా అమ్మి సువార్త కొరకు ఖర్చుపెట్టాడు. తరువాత 'కౌంటుజంజెం డార్ఫ్ మోరేమియన్ మిషన్' అనే సంస్థగా ఏర్పడి అనేక మిషనరీలను పంపడానికి మొదటిదయింది.

ఒకసారి ఒక కుష్టువాడు బ్రదర్ ప్రార్థనా కూటానికి వచ్చాడు. అతడి కాళ్ళపై పుండ్లు పడి వుండటంవల్ల దుప్పటి కప్పుకొని మందిరం వెలుపల కూర్చున్నాడు. ప్రార్థన అయిన తరువాత అతడు బ్రదర్ దగ్గరకు వెళ్ళి తన స్వస్థత కొరకు ప్రార్థించమని అడిగినప్పుడు బ్రదర్ ప్రార్థించాడు. కొంత కాలమైన తర్వాత అతడికి కుష్టువ్యాధి నయమైనట్లు బ్రదర్ కూటాలు జరిపే సమయంలో వచ్చి చెప్పాడు. అదే విధంగా ఒక స్త్రీ క్షయవ్యాధితో తీవ్రంగా బాధపడేది. ఊపిరి తిత్తులకు చీము బాగా పట్టి వాసనకొడుతుంది. అందువల్ల ఆమె ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఆమె బ్రదర్ భక్తసింగ్ రోగుల్ని స్వస్థపరుస్తున్నాడని విని వచ్చి సహోదరుడిచే ప్రార్థన చేయించుకొని వెళ్ళింది. కొద్దిరోజుల్లోనే ఆమె పూర్తిగా స్వస్థత పొందినట్లు చెప్పింది. ఇటువంటి అనేక సంఘటనల వల్ల బ్రదర్ పేరు వేగంగా ప్రజల్లో వ్యాపించింది. అయితే సహోదరుడు తాను మహిమ పొందటం ఇష్టం లేక తనకున్న స్వస్థత వరాన్ని తీసేయమని ప్రభువుని ప్రార్థించాడు. మనిషి ఘనత పొందటం కాదు కాని, దేవుడు ఘనత పొందాలంటాడు బ్రదర్. తనకు స్వస్థత వరం వున్నట్లు ఎన్నడూ ఎవ్వరికీ చెప్పుకోలేదు. వేదికలెక్కి ప్రచారం చేసుకోలేదు. తనకు ఘనత వస్తుందని ఆ వరాన్ని తీసేయమని ప్రభువుని ప్రార్థించిన పరమ ధార్మికుడు. బ్రదర్ పరిశుద్ధ సమాజ కూడికల సమయాల్లో గంటల తరబడి ప్రార్థనలో గడిపేవాడు. కూడికలకు వచ్చిన వాళ్ళు ఎవ్వరూ ఖాళీగా పోకూడదనే దైవతపన ఆయన్లో మెండుగా కనపడేది. ఆ కూటాల ముగింపులో దేవుని వాక్యం విని మారుమనస్సు పొందిన వాళ్ళని చేతులు పైకెత్తమని చెప్పినప్పుడు అనేకమంది దేవుణ్ణి అంగీకరించినట్లు చేతులు పైకెత్తే వాళ్ళు. ఆ కూడికలు ఎంతో ఉజ్జీవింపబడేవి. బ్రదర్ వర్తమానం ఇచ్చిన రోజున ఆవరణమంతా దైవసన్నిధితో నిండి ఊగిసలాడుతుంది.

పెద్ద కథ

# విశ్వాసంలో ఓ మెట్టు

34

తన తండ్రి వలన వేలకొలది తమ జీవితాలలో మేలు పొందారు. ఆయన దగ్గర డబ్బులు దండిగా వున్నప్పుడు ఆయన కొరకు గంటలు, రోజులు తరబడి వేచి వున్నవారు, కనీసం ఆయన సమాధి మీద పూర్తిగా కప్పబడే వరకు లేరు. అంటే ఆయన దగ్గర నుండి డబ్బు వెళ్లి పోయినప్పుడే ఆయనను తమ హృదయాలలో నుండి తొలగించుకున్నారు. ఇప్పుడు ఈ సమాధుల తోటలోనికి రాకుంటే ప్రజలు ఏమైనా అనుకుంటారు అని భావించి హాజరు పలికి వెళ్లిపోయారు.

అయిదు రోజుల తర్వాత కనిగిరి వచ్చిన సామ్యేలు కొరకు ఆశ్చర్యకమైన సంగతులు వేచి వున్నాయి. అందులో మొదటిది, సామ్యేలును ఒంగోలు ప్రభుత్వాస్పత్రికి లాంగ్‌టర్మ్ డిప్యుటేషన్ వేశారు. అంటే ఉద్యోగం కనిగిరిలో, పని ఒంగోలులో. టి.ఏ.లు కాని మిగిలిన అలవెన్సులు కాని ఏమి ఇవ్వబడవు. కొన్ని రోజుల డిప్యుటేషన్ అయితే కుటుంబము లేకుండా చెయ్యవచ్చును. కాని నెలలో, సంవత్సరాలో అయితే ఎలా చెయ్యాలి.

అసలు కనిగిరి హాస్పిటల్‌ను గురించి జిల్లా వైద్యశాఖకు ఎప్పుడు గుర్తుకు వచ్చింది. ఎన్నో సంవత్సరాలుగా కనిగిరి వైద్యశాలలో అంబులెన్సు లేకుండా డ్రైవర్‌ని పోషించిన వారు కనిగిరి ఆసుపత్రికి కారు పంపించే విషయం ఆలోచించకుండా అక్కడి డ్రైవరు విషయం ఎందుకు ఆలోచించారు.

మండలాధ్యక్షుల ఎన్నికల సందడి ప్రారంభమైంది. జనానికి సందడిగా వుంది. యధార్థవాది హృదయంలో ప్రజలందరి మేలు ఆలోచించాడా వ్యక్తి. ఒక వ్యక్తి తన గ్రామ ప్రజలకి సేవ చెయ్యాలంటే ఏ పార్టీతో సంబంధం లేకుండా ప్రజా ప్రతినిధిగా వుండాలి. మండలాధ్యక్షునిగా ఎన్నికై ప్రజలకు సేవ చెయ్యాలనుకున్నాడు. దానికి కొందరు రాజకీయ నాయకులు అడ్డు నిలిచారు. అయినా లాభం లేకుండా పోయింది. అందువలన సామ్యేలును కనిగిరి నుండి పంపించి వేయటమొక్కటే దారి. అధికారం వారి చేతిలో వుంది. ఇది కూడ దేవుని ప్రణాళికలో ఒక భాగమేనని తర్వాత కాలంలో సామ్యేలు తెలుసుకున్నాడు.

రెండవ సంగతి ఏమంటే, హాస్పిటల్లో పనిచేసే సిస్టర్ రాజకుమారి ఒకరోజు సామ్యేలుతో 'మా తమ్ముడిని చూశావా?' అని అడిగింది. 'మీకు తమ్ముడు ఉన్న సంగతే నాకు తెలియదు. ఎప్పుడు వచ్చాడు?' అన్నాడు సామ్యేలు. 'వచ్చాడు కాదు, హాస్పిటల్లో ఉద్యోగంలో చేరాడు' అంది. 'ఎక్కడ వున్నాడు' అన్నాడు సామ్యేలు. 'ఎక్స్‌రే డిపార్ట్‌మెంట్‌లో' అని చెప్పి వెళ్ళిపోయింది.

రాజకుమారిలానే వుంటాడు కదా అనుకుంటూ ఎక్స్‌రే గదికి వెళ్ళాడు. డార్క్‌రూంలో నుండి బయటికి వస్తూ ఎదురుగా వున్న సామ్యేలును చూసి పలకరింపుగా నవ్వి ఆఫీసురూం వైపు వెళ్ళిపోయాడు. ఆరడుగుల ఎత్తు, పచ్చని పసిమి రంగు ఇతనిని ఎప్పుడూ చూడలేదే మరి బాగా పరిచయమున్న వ్యక్తిలా పలకరింపుగా నవ్విన ఈ అబ్బాయి ఎవరై వుంటారు? అని ఆలోచిస్తూ నిల్చుండిపోయాడు సామ్యేలు.

'లోపలికి రండి సామ్యేలుగారు' అంటూ రేడియోగ్రాఫర్ వెంకటేశ్వర్లుగారు ఆహ్వానించారు. 'ఇప్పుడు బయటకు వెళ్లిన ఆయన ఎవరు?' అన్నాడు సామ్యేలు. 'అశోక్, డి.ఆర్.ఎ., నెల్లూరులో ట్రైనింగ్ అయ్యి ఇక్కడ అప్పాయింట్ అయ్యారు. మన స్టాఫ్ రాజకుమారి బ్రదర్' అన్నాడు. సామ్యేలు ఆశ్చర్య పోయాడు. 'నన్ను చూసి పలకరింపుగా నవ్వాడు, ఇంతకు ముందు చాలా పరిచయస్తునివలె' అన్నాడు సామ్యేలు. వెంకటేశ్వర్లు నవ్వాడు. 'ఏం' అన్నాడు సామ్యేలు. 'ముందు ముందు మీరే చూస్తారుగా. బూతద్దం పెట్టి వెదకినా, ఎక్స్‌రే తీసినా ఆయనలో కల్మషం కనబడదు. ప్రతి ఒక్కరిని తనకంటే యోగ్యునిగా భావిస్తాడు. అందరిని ప్రేమిస్తాడు' అన్నాడు. అయిదు రోజులు గడచిపోయినవి. అశోక్‌తో రోజు ఏదో ఒక సాకుతో మాట్లాడేవాడు సామ్యేలు. లోకాన్ని తన నవ్వుతోనే జయించగలడు అనుకున్నాడు.

ఇంకా పెండ్లికాలేదు కాబట్టి నవ్వుతూ వున్నాడు. పెండ్లయితే ఈ నవ్వు పోతుంది కదా అనుకున్నాడు. కాని కొన్ని నెలల్లోనే వివాహం జరిగింది. అయినా అశోక్‌లో ఏ మార్పు రాలేదు. ఎవరిని ఎన్నడు విరోధించడంకాని, నొప్పించటంకాని, విసుకున్నట్లుగాని సామ్యేలు చూడలేదు. మానవ జీవితంలో విచారం, దుఃఖం, వేదన అనేవి అన్ని

వయస్సులలోను, అన్ని స్థితులలోను మరణించే వరకు వెంటాడుతూ హృదయంలోనే కాపురం చేస్తాయి. కాని వాటిని బయటకు ప్రదర్శించకుండా వుండటానికి ఎంతో ఆత్మస్థైర్యం కావాలి. ఇది పుట్టుకతో వస్తుందా లేక మనం సాధన చేసి సాధించగలమా? సామ్యేలు చాల పట్టుదలగా సాధన చేయ నారంభించి ఆ స్థితి సాధించలేకపోయాడు. కాని యధార్థంగా దేవునితో సహవాసం చేయసాగినవాడు మాత్రమే ఆ స్థితికి చేరుకున్నా, అశోక్‌వలె హృదయ మృదుత్వం సాధించలేడు.

కనిగిరి ఆసుపత్రిలో చేరిన నాటనుండి ఇంతవరకు ఒడిదుడుకులు లేకుండా సాగిన జీవితం. రాజకీయ నాయకుల ప్రవేశంతో మరో మలుపు తిరిగింది. కుటుంబాన్ని ఒంగోలుకు తరలించలేదు. తను ఒక్కడే ఒంగోలులో జీవించలేదు. కనిగిరిలో వుంటే ప్రెస్‌లో పనిచేస్తూ తన స్వంత అవసరాలకు సరిపోయే డబ్బులు రోజూ సంపాదించుకోవచ్చు. ఇప్పుడైతే రోజూ రాను పోను బస్సు చార్జీలు, హోటల్ భోజనం. కష్టాలు పంచుకోడానికి ఒక్క స్నేహితుడు కూడ లేడు. సహాయం అంటే డబ్బు సాయంకాదు గాని, హృదయంలో నిండివున్న సమస్యలు అవి ఎవరూ తీర్చకపోయినా వాటిని బయటకు తెచ్చినప్పుడు దోసిలి పట్టినట్లుగా వినే హృదయం ఒకటి ఎదురుగా వుంటే ఆ సమస్యలు తీరకపోయినా హృదయానికి వేదన కలిగించవు.

ప్రతిరోజూ ఉదయాన్నే నాలుగు గంటలకు నిద్రలేచి, 8 గంటలకు ఒంగోలు హాస్పిటల్లో సంతకంచేసి, రూములో కూర్చుని మధ్యాహ్నం రెండు గంటలకు బస్టాండుకు వచ్చి కనిగిరి చేరటం. ఒంగోలులో హాస్పిటల్ పరిపాలన ఆర్.యం.ఓ. ఓబన్నగారు ఎంత హుందాగా కనిపిస్తాడో అంత దయార్ధ హృదయుడు. సామ్యేలు గత చరిత్రను, పుష్పాంజలితో పనిచేసిన స్టాఫ్ ఆయనకు చెప్పారంట అందుకని సామ్యేలును గౌరవంగా, ప్రేమగా చూసేవాడు. ఒకరోజు ఉదయం 8-30 గంటలకు హాస్పిటల్ ఆఫీసులో రిజిస్టరులో సంతకము చేయటానికి అరగంట ఆలస్యంగా వెళ్తున్న సామ్యేలుకు ఎదురుగా కూర్చున్న ఓబన్నగారు కనిపించారు. సామ్యేలుకు భయంవేసింది. రిజిష్టరులో సంతకం చేస్తుంటే, 'ఆలస్యం అయిందేమి?' అన్నాడు మృదువుగా. సామ్యేలు నిలుచుండి పోయాడు. 'చెప్పండి' అన్నాడు గౌరవంగా. 'కనిగిరిలోనే బస్సెక్కటం ఆలస్యం అయింది' అన్నాడు సామ్యేలు విన యంగా. 'ఎందుకు' అన్నాడు ఓబన్నగారు. కొంచెంసేపు మౌనంగా వుండి 'చార్జీకి డబ్బులు ఆలస్యం అయింది' అన్నాడు కొంచెం సిగ్గుగా. ఆయన లేచి నిలబడి వెనుక జేబులో నుండి రెండు వంద కాగితాలు తీసి సామ్యేలుకు ఇచ్చాడు. సామ్యేలు కృతజ్ఞతతో ఆ డబ్బులు తీసికొని బయటకు వచ్చాడు. చాలకాలం గడచిన తర్వాత తన విషయంలో తనను గురించి ఆలోచిస్తున్న ఒక దయార్ధ హృదయుడు ఈ హాస్పిటల్లో వున్నాడు అని తెలుసుకున్నాడు సామ్యేలు. ఓబన్నగారి భార్య ప్రకాశంజిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్‌గా వున్నారు. ఇంత ఉన్నత స్థితిలో వున్న వ్యక్తి తనవంటి సామాన్యుని విషయం ఆలోచించటం అసాధారణ విషయం కదా! దేవుని విషయం, దేవుని ప్రేరణ విషయం ప్రక్కన పెడితే, దయగల హృదయం వుంటేనే కదా, దేవుడు ఇతరుల యెడల దయ చూపించటానికి వాడుకొనేది.

డాక్టరు ఓబన్నగారంటే ఒక విధంగా ప్రకాశంజిల్లా మొత్తానికి వైద్య విభాగంలో అగ్రగణ్యుడనే చెప్పాలి. అటువంటి వాని హృదయాన్ని సామ్యేలు విషయంలో ప్రేమగా స్పందింప జేసిన దేవునికి కృతజ్ఞత చెల్లించటం మర్చిపోయాడు సామ్యేలు. హృదయమంతా ఓబన్నగారి విషయంలో కృతజ్ఞతతో నిండిపోయింది.

ఒక నెల రోజుల వరకు హాస్పిటల్ సూపరింటెండెంట్ సామ్యేలును ఏ పనికి పంపించలేదు. అందువలన ఏ సమయంలో ఆయన పంపిస్తాడోనని ప్రతి నిమిషం ఒక నెలరోజులు ఎదురు చూస్తూనే గడిచిపోయాయి. హాస్పిటల్ సూపరింటెండెంట్‌గారు ఒక రోజు పిలిపించాడు. ఉద్యోగానికి ఇంటర్వ్యూవలె ప్రశ్నలు అడిగాడు. ఆయన మాట్లాడుతున్నంత వరకు ఆయన ఒక మనిషివలె, మానవులకుండే ఏ భావనలు తనకు లేవన్నట్లు తను ఆస్పత్రి మొత్తానికి మూల స్థంభ మైనట్లు, తను తప్పితే ఇక్కడి వారంతా చాల హీనజాతి వారైనట్లు మాట్లాడాడు. ఆయన జీవితంలో ఎప్పుడైనా ఒక్కసారైనా నవ్వి వుంటాడా? అని అనిపించింది సామ్యేలుకు. అంబులెన్సు తాళాలు సామ్యేలుకు ఇస్తూ 'ఇప్పుడున్న డ్రైవర్ గుమస్తా పని కొరకు పరీక్షలు వ్రాసి పాసై గుమస్తా అయ్యాడు నువ్వు ఎప్పుడో బి.ఏ. చదివినా డ్రైవర్‌గానే వున్నావు' అన్నాడు హేళనగా అన్నాడో, జాలిగా అన్నాడో సామ్యేలుకు అర్థం కాలేదు. ఆయన హృదయంలో నుండి అన్ని భావాలు ఒకే రూపంలో బయటకు వస్తాయి. నేను సూపరింటెండెంటుని అంటున్నట్లుగా ఇతరులకు కనిపిస్తాయి.

# ప్రాణులతో పరిచర్య

ప్రభువైన యేసు పరలోకము నుండి భూలోకమునకు, మానవ శరీరమును ధరించుకొని వచ్చాడు. ఈ లోక వాసులందరు పాపమును విడిచి పరిశుద్ధ జీవితములో ప్రవేశించుటకు పరిపూర్ణమైన మార్గమును, తన యొక్క పరిచర్య ద్వారా ప్రత్యక్షపరిచాడు. యేసు మార్గములో నడిచిన వారందరు కూడ ఆయన శిష్యులే. ఆయనకు ప్రియమైన కుమారులే. వారందరు కూడ యేసువలె పరిచర్య చేస్తూ జీవించారు. అనేకులు మార్గదర్శకులు కావాలి. అదియే యేసు యొక్క నిత్యసంకల్పమైయున్నది.

అంతేకాక ప్రభువు సేవా పరిచర్యలో ఆయన సృష్టించిన ప్రాణులను కూడ ఉపయోగించాడు. ముఖ్యంగా జంతువులు, పక్షులు తమ వంతు సేవ చేసినట్లు గమనించగలము. శిష్యులు వెళ్ళి యేసు తమకు ఆజ్ఞాపించిన ప్రకారము చేసి, ఆ గాడిదను దానిపిల్లను తోలుకొని వచ్చి వాటి మీద తమ బట్టలు వేయగా ఆయన బట్టల మీద కూర్చుండెను. జన సమూహములో అనేకులు తమ బట్టలు దారి పొడుగునా పరిచారు. కొందరు చెట్ల కొమ్మలు నరికి దారి పొడుగునా పరిచారు. జనసమూహములోను ఆయనకు ముందు వెళ్ళుచుండిన వారు వెనుక వచ్చుచుండిన వారును దావీదు కుమారునికి జయము; ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడునుగాక: సర్వోన్నతమైన స్థలములో జయము అని కేకలు వేయుచుండిరి (మత్తయి 21:6,7). ఈ వాక్యములో యేసు గాడిదపై కూర్చుని ఊరేగింపులో పాల్గొనినట్లుగా చూస్తున్నాము. శిష్యులతో సహ జనులందరును కూడ జయ జయ ధ్వనులు చేశారు. యేసుక్రీస్తు జీవిత చరిత్రలో ఈ సన్నివేశము ఈ సంధర్భము ఎంతో ఉత్సాహభరితమైనది, ఆనందించదగినది. అయితే కొన్ని రోజుల తర్వాత ఈ వీధుల గుండా ఆయన కొరడా దెబ్బలతో, హింసలతో సిలువ మోయవలసి వుంది. ఇప్పటికి కొన్ని స్థలాలలో చూస్తూ వుంటాము బలి యిచ్చే జంతువును అలంకరించి గొప్ప ఉత్సవముతో ఊరేగింపుతో చాలా ఘనంగా ఆర్భాటముతో వీధి స్థలానికి బలిపశువును తీసుకు వెళుతూ వుంటారు. యేసు గాడిదపై ఉత్సాహముతో, ఊరేగింపుతో వెళ్ళుట కల్వరి బలిపీఠానికి సిద్ధపాటుయని తెలుస్తుంది. అయితే ఈ కార్యములో యేసుకు వాహనముగా, మనం హీనంగా భావించే గాడిదను ఎన్నుకొనుట అందరికీ ఆశ్చర్యకరమైన విషయము. సాదారణముగా నేరము చేసిన వారిని ప్రజలలో హేళన చేయుటకు, అవమాన పరచుటకు గాడిదపై ఊరేగిస్తారు. అందువలననే గాడిద హీనమైనదిగా పరిగణింప బడింది. సాధారణముగా పనిచేతగానివాణ్ణి సోమరి పోతు అనో గాడిదాయనో దూషించుట చూస్తూనే వున్నాము. కనుక గాడిద జంతువులలో హీనమైనది. అయినను లోక రక్షకుడు యేసు దానిని తన వాహనముగా ఎన్నుకొనుట ద్వారా దానికి అత్యంత ప్రాధాన్యత కలిగింది. యేసుక్రీస్తు జీవిత చరిత్రలో వుండవలసి వచ్చింది. జంతువులన్నింటిలో హీనంగా ఎంచ బడిన గాడిద యేసును మోయుట ద్వారా ఘనత పొందినదని చెప్పవచ్చును. ఈ విధంగా గాడిద యేసుకు పరి చర్య చేసినట్లు గమనించగలం.

మరియు పాత నిబంధనలో ఒక ప్రవక్తకు వాహనమైన గాడిద మానవ స్వరముతో బుద్ధి చెప్పినట్లుగా చూడగలము. 'అప్పుడు యెహోవా ఆ గాడిదకు వాక్కు నిచ్చెను గనుక అది నీవు నన్ను ముమ్మారు కొట్టితివి. నేను నిన్నేమి చేసితినని బిలాముతో అనగా బిలాము నీవు నా మీద తిరుగ బడితివి, నా చేత ఖడ్గమున్న యెడల నిన్ను చంపియుందునని గాడిదతో అనెను. అందుకు గాడిద – నేను నీ దాననైనది మొదలుకొని నేటివరకు నీవు ఎక్కుచు వచ్చిన నీ గాడిదను కానా? నేనెప్పుడైనా నీకట్లు చేయుట కద్దా? అని బిలాముతో అనగా అతడు – లేదనెను. అంతలో యెహోవా బిలాము కన్నులు తెరచెను గనుక దూసిన ఖడ్గము చేత పట్టుకొని త్రోవలో నిలిచియున్న యెహోవా దూతను అతడు చూచి తలవంచి సాష్టాంగ నమస్కారము చేయగా... (సంఖ్యా. 22:28–30).

క్రొత్త నిబంధనలో యేసును మోసి కీర్తికెక్కిన గాడిద, పాతనిబంధనలో దేవునిచేత మానవ స్వరమును గ్రహించి ప్రవక్తయైన బిలాముకు బుద్ధి చెప్పినట్లు చూస్తాము. ఈ విషయములో గాడిద ప్రవక్తను మోయుటయే కాకుండా ఆయనకు బుద్ధి చెప్పి సరియైన మార్గములో నడిపించుటకు దోహదకారియై తన వంతు పరిచర్య జరిగించింది.

ఈ రీతిగా పక్షియైన ఒక పావురము సేవ చేసినట్లు చూస్తాము. ఆదికాండములో భయంకరమైన జలప్రయము తర్వాత నేల ఆరిపోయినట్లు వార్త నోవహుకు ఒక పావురము తెలియజేసినట్లు వ్రాయబడివుంది. 'అతడు మరి ఏడు దినములు తాళి మరల ఆ నల్ల పావురమును ఓడలో నుండి వెలుపలికి విడిచెను. సాయంకాలము అది అతని యొద్దకు వచ్చినప్పుడు త్రుంచబడిన ఒలీవ చెట్టు ఆకు దానినోట నుండెను గనుక నీళ్ళు భూమి మీద నుండి తగ్గిపోయెనని నోవహుకు తెలిసెను' (ఆది. 8:10). ఈ విధంగా పక్షియైన పావురము వార్తనందించి పరిచర్య చేసినట్లు చూడగలము. అదే రీతిగా ఒక కాకి ప్రవక్తయైన ఏలియాకు ఆహారము అందించినట్లు చూడగలము. 'అక్కడ కాకోలములు ఉదయ మందు రొట్టెను మాంసమును, అస్తమయమందు రొట్టెను మాంసమును అతని యొద్దకు తీసుకొని వచ్చుచుండెను. అతడు వాగు నీరు త్రాగుచూ వచ్చెను' (1రాజులు. 17:6). ఈ విధంగా ప్రవక్తయైన ఏలియాకు కాకోలములు ఆహార మును అందించి సేవ చేసినట్లు చూస్తున్నాము. కాకోలము అంటే కాకియేగాని మరొకటి కాదు. ఇంగ్లీషులో దీనిని 'రావెన్' అంటారు. ఈ కాకి మామూలు కాకి కంటె కాస్త పెద్దగా, నల్లగా వుంటుంది. దీని అరుపు కూడా వికృతంగా వుంటుంది. ఈ కాకోలము అనే నల్లని పెద్దకాకి చేత దేవుడు ఏలియా ప్రవక్తకు ఆహారము ఏర్పాటు చేశాడు. ఈ రీతిగా కాకులు దేవుని ప్రవక్తకు ఆహారము అందించి పరిచర్య జరిగించినట్లు తెలుస్తుంది. మరియు కొత్త నిబంధనలో కోడిపుంజు యేసు శిష్యుడైన పేతురుకు బుద్ధి చెప్పినట్లు చూస్తాము. 'అందుకతడు ఆ మనుష్యుని ఎరుగనని చెప్పి శపించుకొనుటకును ఒట్టుపెట్టు కొనుటకును మొదలుపెట్టెను. వెంటనే కోడికూసెను. కనుక కోడి కూయక మునుపు నీవు నన్నెరుగనని ముమ్మారు చెప్పె దవని యేసు తనతో అనిన మాట పేతురు జ్ఞాపకము తెచ్చు కొని వెలుపలికి పోయి సంతాపపడి యేడ్చెను' (మత్త. 26:74,75). ఇట్లు పేతురు యేసు చెప్పిన మాటను మరచి మూడుసార్లు యేసును ఎరుగనని బొంకిన విషయము కోడి తన కూతతో పేతురుకు జ్ఞాపకమునకు తెచ్చినది. ప్రాణభయంతో యేసును ఎరుగనని చెప్పిన పేతురును కోడి మేల్కొలిపినది. అప్పుడు పేతురు తన దోషమును తెలుసుకొని వెంటనే సంతాపపడి ఏడ్చినట్లు చూస్తున్నాము.

ఈ రీతిగా జంతువులు, పక్షులు తమ వంతు సేవ చేశాయి. గాడిద జంతువులలో హీనమైనదైనా లోక రక్షకుడు యేసు కూర్చొనుటకు వాహనమై యేసుకు తన వంతు సేవ చేసి, యేసు చరిత్రలోకి వచ్చింది. అదేరీతిగా దారితప్పిన ప్రవక్త బిలాముకు దేవుడిచ్చిన మానవ స్వరముతో బుద్ధి చెప్పి దేవుని కార్యము జరిగించుటకు దేవుని జనాంగమును దీవించుటకు దోహదమైనది. అందుకు తాను చేయవలసిన సేవ చేసింది. అలాగే జలప్రళయము తర్వాత భూమియంతట నేల పూర్తిగా ఆరిపోయినట్లు నివాసమునకు అనుకూలమైనట్లు త్రుంచబడిన ఒలీవ చెట్టు ఆకును తీసుకువచ్చి నోవహుకు ఇచ్చి తన వంతు పరిచర్య జరిగించింది. అలాగే క్షామము సంభవించినప్పుడు ప్రవక్తయైన ఏలియాకు కాకోలము ఆహారము అందించి అన్నదాతగా ఆకలి తీర్చిన పక్షులుగా పరిచర్యలో నిలిచాయి. ప్రకృతిలో ప్రాణులు ఆత్మలేనివైనను ఏదో రీతిగా వాటి యొక్క సేవలు జ్ఞానముగల మానవాళికి ఉపకరించినట్లు చూస్తున్నాము. కావున యేసును నమ్మిన వారు కూడ కొంత సమయము దేవుని సేవకై వినియోగించు టకు ఈ ప్రాణుల పరిచర్యలు ప్రోత్సాహము కలిగిస్తుంద నుటలో సంశయము లేదు. కాబట్టి ఇతరులకు సేవచేసి సాక్షిగా వుండాలి. అప్పుడే ప్రభువు రాకడలో పాలుపొందు టకు అవకాశము కలుగుతుంది.


సెప్టెంబర్ నెలలో జరగబోవు

# హన్నాకృప పాఠకుల సదస్సు

కొరకు ప్రార్థించండి

# హరకుమార్

నెల్లూరు జిల్లా అనుమలవీడు గ్రామ వాస్తవ్యులు కొల్లి బాలరంగయ్యగారికి నలుగురు సంతానము. అందులో జ్యేష్ఠుడు వెంకట రంగయ్య. కనిగిరి గోరంట్ల శ్రీరాములుశెట్టి గారి కుమార్తె సత్యవతిని వివాహము చేసుకొనిన తర్వాత నెల్లూరు పప్పుల వీధిలో అత్తగారింట జీవనం సాగించారు. వీరికి ఏడుగురు మగ సంతానము. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేవారు. ప్రతి ఆదివారం వ్రతాలు, భజనలు తప్పక జరిగించి, ప్రతిరోజూ దీపారాధన చేసేవారు.

ఉద్యోగరీత్యా అనేక పట్టణాలు తిరిగారు. పొదిలి, కనిగిరి, కురిచేడులలో తహసీల్దారుగా పనిచేశారు. వీరి సంతానంలో నాల్గవవాడు హరకుమార్. 1946లో హరనాద్ బాబా గొప్పగా పూజింపబడినాడు. అందువలన తన కుమారు నికి హరకుమార్ అని నామకరణం చేశాడు. 6వ తరగతి నుండి ఎస్సెస్సెల్సీ వరకు కనిగిరి జడ్.పి. హైస్కూల్లో తర్వాత నర్సరావుపేటలోను, గుంటూరు ఎ.సి. కాలేజి, హిందూకాలేజి లోను కాలేజి విద్యనభ్యసించారు.

1963లో పరీక్షలు వ్రాసి సెలవులకు ఇంటికి బయలు దేరాడు. సినిమా చూసి వెళ్ళాలని స్కూటర్ మీద వెళ్తూ ఒక మూల తిరుగుడులో ఒక లారీకి ఎదురు కొట్టాడు. స్కూటర్ లారి అడుగుకు వెళ్ళిపోయింది. గాయాలు లేవు, రక్తం కారలేదు. ఎముక విరుగలేదు. గుంటూరు గవర్నమెంటు జనరల్ హాస్పిటల్లో 23 రోజులు కోమాలో వున్నాడు. తర్వాత రెండు కాళ్ళకు స్పర్శ, చలనం లేకుండా వున్నాయి. తర్వాత కొంత కాలానికి స్పర్శ రావటం ప్రారంభమైంది.

రాయవేలూరు హాస్పిటల్‌కు తీసికొని వెళ్ళారు. ఆపరేషన్ చేసినా ఫలితం లేకపోయింది. కొంతకాలం హోమియో, ఆయుర్వేద వైద్యము చేయించారు. గొట్లగట్టు గ్రామం వద్ద పొదిలి కొండలలో చిన్న శివాలయంలో ఒక సన్యాసి వున్నాడు. అతడు ఏడు వారాలు వైద్యం చేశాడు. తండ్రి నెల్లూరు దగ్గర ఆత్మకూరులో పనిచేస్తున్నందున పరమానందయ్య ఆశ్రమంలో తొమ్మిది వారాలు పూజలు చేశారు. వేర్పేడు నుండి బ్రహ్మానందస్వామి ఇంటికి వచ్చి పూజలు చేసేవారు. గొలగల మూడి వెంకయ్యస్వామి వారిని యింటికి తీసికొని వచ్చారు. ఇంట్లో నిప్పుగుండం మండిస్తూ పూజలు చేయించారు. తర్వాత ఆయన మాట ప్రకారం కడపజిల్లా ఒంటిమిట్ట రామా లయంలో పూజలు చేశారు. ఇవన్నీ ముగిసిన తర్వాత మానసికంగా ఆయన కృంగిపోయారు. వ్యసనాలకు బానిస అయ్యాడు. సిగరెట్లు విపరీతంగా త్రాగటం, ఎప్పుడూ పేకాట ఆడటం, రాత్రంతా త్రాగటం చేసేవాడు.

పొదిలిలోను, కనిగిరిలోను వున్నప్పుడు కోలా అలెగ్జాం దరుగారితో చర్చికి వెళ్తుండేవారు. వారి తల్లిగారు ఎ.బి.యం. స్కూలులో చదివినందు వలన క్రైస్తవులు ఆమెకు కొద్దిగా తెలుసు. కొన్ని పాటలు పాడుతుండేది.

1974లో ఆరోగ్యం క్షీణించినందున నెల్లూరులో సెయింట్ జోసఫ్స్ హాస్పిటల్లో చేరారు. హాస్పిటల్ రూములో యేసుప్రభువు ఫోటో ఒకటి వుంది. ఆ ఫోటో వద్ద ఎల్లప్పుడూ దీపము వెలుగుచుండేది. ఒకరోజు రాత్రి నిద్రపట్టక ప్రభువు ఫోటోవైపు చూస్తుంటే రాత్రి పన్నెండు గంటల సమయంలో 'బిడ్డా, నన్ను అంగీకరించు' అనే మాటలు వినబడ్డాయి. 'ప్రభువా, నేను నిన్ను అంగీకరిస్తు న్నాను. నాకు కావలసిన సమాధానం అనుగ్రహించు' అన్నాడు. మరేమి అడగలేదు. 'సరే' అన్న మాట వినిపిం చింది. ప్రార్ధన చేసుకొని పడుకొని నిద్రపోయాడు. తెల్లవారే సరికి మనసంతా ప్రశాంతంగా వుంది.

ప్రభుని దర్శనమైన తర్వాత ఆయన హరకుమార్ గారికిచ్చిన మొదటి బహుమానం ఆయన సతీమణి హేమలత. ఆమె హాస్పిటల్లో నర్సింగ్ స్టూడెంటు. ఇరవై రోజుల పరిచయం స్నేహంగా మారి ప్రేమగా స్థిరపడింది. వివాహం చేసికోవాలని నిర్ణయించుకున్నారు. హేమలతగారికి హరకుమార్‌గారి మీద ప్రేమకంటే జాలి, కరుణ పాళ్ళు ఎక్కువగా వుండినవి. హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన రెండు నెలలకు సేల్స్‌టాక్స్ డిపార్ట్ మెంటులో ఇంటర్వ్యూ వచ్చింది. డి.సి. ఆఫీసు పై అంతస్తులో వుంది. కాళ్ళకు బూట్లు వేసుకొని రెండు కర్రల సహాయంతో మెట్లు ఎక్కుతుంటే జారిపడిపోయాడు. ఆఫీసు మేనేజరుగారే వచ్చి ఆయనను లేపి నిలబెట్టాడు.

అందరికంటే ఎక్కువ మార్కులు సంపాదించినందున

నాటి కలెక్టర్ స్వామినాధన్ వీరికి ఉద్యోగం ఇచ్చారు. క్రింది ఉద్యోగులకు ఇష్టం లేదు. కాని ప్రభువే ఆఫీసరు మనసు ప్రేరేపించాడు. వ్రాత పరీక్ష మిద్దె మీద జరిగినప్పుడు, ఆఫీసరే క్రిందికి వచ్చి పరీక్ష వ్రాయించాడు. ఇవన్నీ ప్రభువు ప్రేరేపితములే.

వారి వివాహమునకు రెండు వైపుల వారు అంగీకరించ లేదు. మిత్రుడు దాసరి యిర్మీయా సహాయంతో క్రైస్తవ వివాహం జరిగింది. హేమలతకు గవర్నమెంటులో నర్సు ఉద్యోగం లభించింది. వేరు కాపురం పెట్టారు. ఆమె రాత్రి డ్యూటీలకు వెళ్తుండటం వలన ఇంట్లో ఇబ్బందిగా వున్నందున ఆమె ఉద్యోగం మానేసింది. 1977లో యేసుప్రభువును స్వంత రక్షకునిగా అంగీకరించక ముందు కూడ క్రమంగా చర్చీకి వెళ్తుండేవాడు. నెల్లూరు బాప్టిస్టు చర్చిలోనికి మూడు చక్రాల బండిని రానిచ్చేవారు. కావున ఆ చర్చీకి వెళ్తుండేవాడు.

ఒకరోజు లోన్‌స్టార్ చర్చి పాస్టరుగారు అతన్ని పలకరించి, అతని సాక్ష్యము విని బాప్తిస్మము తీసికొంటేనే కాని క్రైస్తవ్యం పరిపూర్ణం పొందదని చెప్పారు. 1977 అక్టోబర్ 12న అక్కడే బాప్తిస్మం తీసుకున్నాడు. అయినా ఆత్మలో ఎదుగుదల లేదు. 1981లో వారికి ఒక పాప పుట్టింది. పాపకు మణిదీపిక అనే పేరు పెట్టారు. 1984లో వారిని ఒంగోలు బదిలీ చేశారు. జువెట్ మెమోరియల్ చర్చిలో ఆగస్టిన్ పాస్టరుగారు రెఫరెన్సు తీయమనేవాడు. వారి ఆఫీసులో మిత్రుడు బైబిలు చదవమనే వాడు. అప్పటి నుండి బైబిలు రోజూ చదవనారం భించాడు.

తర్వాత చీరాల మార్చారు. అప్పుడు ఆర్థికముగా, మానసికంగాను గొప్ప పోరాటములో నలిగిపోయారు. చీరాలలో లూథరన్ చర్చి ఎదురుగా అద్దె యింట్లో ఉన్నారు. ఆ చర్చి కాంపౌండులో తరచుగా ఆరాధన కూటములు జరుగుతాయి. వాక్యము నేరుగా వారి యింట్లోకి వినిపించేది. రేడియోలో వచ్చే ప్రసంగములు ఎక్కువగా వినేవారు. అప్పుడు ప్రభువులో బాగా ఎదిగారు. నలుగ గొట్టబడుట, ఆత్మలో ఎదుగుటకే అని తెలుసుకున్నారు.

1999 ఎ.సి.టి.ఓగా ప్రమోషన్ ఇచ్చి ఒంగోలు మార్చారు. జకరయ్య డాక్టరుగారి హాస్పటల్ దగ్గర కాపురం కొద్దికాలానికే నెల్లూరు మార్చారు. ఆయన ఏర్పరచుకొనిన జీవితాలలో ఏ సంఘటన జరిగినా అది వారి ఆత్మీయ మేలునకే జరుగుతుంది అని తెలుసుకున్నారు. నెల్లూరు వచ్చిన తర్వాత గుడ్‌న్యూస్ బాప్టిస్టు చర్చి పాస్టరుగారైన ఎడ్వర్డ్ జాషువాగారు వీరిని ఆత్మీయంగా ముందుకు నడిపించారు. వాక్యపరిచర్య చేయటం కూడా అక్కడే ప్రారంభమైనది. తర్వాత సూళ్ళూరుపేటలో వుంటూ ఒక ఆటో కొని ఆయన దానిని నడిపేవిధంగా మార్పులు చేసి ఆ ఆటోలోనే సేవ చేస్తూ వుండేవారు. ప్రస్తుతం ఆ ఆటోలోనే విజయవాడ నుండి మద్రాసు వరకు తిరుగుతూ సువార్త సేవ చేస్తున్నారు. 2004లో ఉద్యోగ విరమణ అనంతరం ఒక ఇల్లు కొనుక్కున్నాడు. కుమార్తెకు ఒక హార్డ్‌వేర్ ఇంజనీర్‌తో క్రైస్తవ వివాహం జరిపించారు. వారికి 'హూరు' అనే కుమారుడు జన్మించాడు.

ప్రస్తుతం తన భార్య హేమలత, కుమార్తె మణిదీపిక, మనుమడు హూరుకుమార్‌తోను, ఎల్లప్పుడు ఆయనను దర్శించే సువార్తికులతో కాలం గడుపుతూ సువార్త సేవకై అనేక గ్రామములు, పల్లెలు వెళ్తున్నారు.



## క్విజ్ జూలై నెల ప్రశ్న ? 44

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

1. **దేవుని దృష్టికి నీతి ఏమిటి?**
2. **గుండెపోటు, చత్వారము, బి.పి. మొదలగు రుగ్మతలకు కారణము ఏమని వ్రాయబడినది?**

**జవాబుల కొరకు ద్వితీ.కాండము 21వ అధ్యాయం నుండి 34వ అధ్యాయము వరకు చదవండి**

**జూన్ నెల ప్రశ్నకు జవాబులు :**

1. పొంగని ఆహారము ఏమి చేయును?
జవాబు: బాధను స్మరణకు తెచ్చును. ద్వితీ. 16:3.
2. ఆది. 9:20
జవాబు: మీ బెదురు, భయము. ద్వితీ. 11:25
3. నీతిమంతుని మాటలకు అపార్థము పుట్టించునది?
జవాబు: లంచము. ద్వితీ. 16:19
4. మోషే వ్రాసిన ధర్మశాస్త్రమందలి ధర్మము ఎక్కడున్నది?
జవాబు: నీ హృదయమున, నీ నోటనున్నది.

**ఈ నెల పోషకులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| రెవ.డా॥కె.జోసఫ్, ఐ.ఇ.ఆర్.యఫ్ | ఒంగోలు | 1000 | శ్రీమతి ఐజక్‌మణి | హైదరాబాద్ | 300 |
| డా॥ పి. హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 | శ్రీమతి ఉషాప్రియ | వరంగల్ | 300 |
| రెవ. డా॥ యం.యస్.శాంతవర్థన్ | గుంటూరు | 1000 | శ్రీ యోబు | గుంటూరు | 300 |
| శ్రీమతి తాతపూడి అనితరాయ్ | నెల్లూరు | 1000 | శ్రీ జె. ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యమ్మ | ఒంగోలు | 1000 | శ్రీమతి విద్యావతిప్రసాద్ | విజయవాడ | 200 |
| శ్రీమతి పద్మ డానియేల్ పిళ్ళై | హైదరాబాద్ | 1000 | శ్రీ సంతోష్ | గుంటూరు | 200 |
| శ్రీమతి రణిత జ్ఞానకుమార్ | హైదరాబాద్ | 1000 | శ్రీమతి క్రాంతికుమారి | గుంటూరు | 200 |
| శ్రీ దిలీప్ కుమార్ | హైదరాబాద్ | 500 | సహో.సులోచనమోజస్ | బెంగుళూరు | 200 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాద్ | 500 | శ్రీ భక్తవత్సలదాస్ | నెల్లూరు | 200 |
| కుమారి ప్రతిమ | హైదరాబాద్ | 500 | బ్రదర్ అశోక్ కల్వరి | హైదరాబాద్ | 200 |
| షేక్ జాని | గుంటూరు | 500 | శ్రీ రాపూరి కృపారావు | బాపట్ల | 200 |
| శ్రీమతి కృపమ్మ | గుంటూరు | 500 | రెవ. యం. పురుషోత్తమ్ | హైదరాబాద్ | 200 |
| శ్రీమతి రాజకుమారి | నెల్లూరు | 500 | శ్రీసి.హెచ్ శ్రీనివాసరావు | హైదరాబాద్ | 150 |
| షేక్ అశోక్ | నెల్లూరు | 500 | పాస్టర్ సుబ్బారావు | బైటమంజులూరు | 150 |
| కుమారి తేజనా | నెల్లూరు | 500 | శ్రీమతి స్వర్ణలత | మంగళగిరి | 150 |
| అపో. ఎబినెజరు | హైదరాబాద్ | 500 | బ్రదర్ ఐ. ఇశ్రాయేలు | హైదరాబాద్ | 150 |
| శ్రీ చాగంటి విజయపాల్ | విజయవాడ | 400 | శ్రీమతి సత్యవతి | నెల్లూరు | 150 |
| శ్రీమతి సావిత్రి | హైదరాబాద్ | 300 | శ్రీ వై.టి.మిత్రా | నెల్లూరు | 150 |
| శ్రీ సునిత్‌కుమార్ | హైదరాబాద్ | 300 | శ్రీ సత్యానందం | నెల్లూరు | 150 |
| | | | శ్రీ విజయరావు | గుంటూరు | 150 |



## ఎస్.యం.ఎస్. పరిచర్య

**ఎవరికైనా ప్రతిరోజు దేవుని వాక్యము ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు ప్రియులు **ఎ.యన్.ఆర్.జక్కంగారు** ప్రతినెల రూ. 1000/- అందించుచున్నారు. వారికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.



సాక్ష్యము

# తాతపూడి అనితారాయ్

కడప పట్టణంలోని ఉప్పలపాడు శ్రీబురారెడ్డిగారి కుమారుడైన స్వామినాధన్‌గారి కుమారుడు మా తండ్రిగారైన డాక్టరు జోసఫ్ ఫ్రాన్సిస్‌గారు, మా అమ్మగారు వసంత. వారిద్దరూ డాక్టర్లు. మేము అయిదుగురు సంతానము. ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు.

మా అమ్మ వసంతగారి సహోదరుడు, నా మేనమామ సన్నిపీటర్‌గారు శ్రీవై.యస్.వెంకటరెడ్డిగారి కుమార్తె సుగుణమ్మను వివాహం చేసికున్నారు. నా పేరు అనిత. మా ఇంట్లో నేను రెండవ కుమార్తెను. నా తల్లిదండ్రులు ఇద్దరూ గవర్నమెంటు డాక్టర్లు అయినందున ప్రతి మూడు సంవత్సరములకు ఒక ఊరు బదలీ అవుతుండేవారు. ఈ క్రమంలో మేము వెంకటగిరి, కడప, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, రాజోలులో వున్నాము.

నా ఎలిమెంటరీ విద్య రాజోలులో, హైస్కూలు విద్య వెంకటగిరిలోను జరిగింది. కాలేజీ కొరకు నెల్లూరులో చేరి ఇంగ్లీషు మీడియం లేనందున గుంటూరు మహిళా కళాశాలలో చదివాను. మా తండ్రిగారు పేరుప్రఖ్యాతులు కలిగిన సర్జన్ అయినందున ఎక్కువ కాలము వైద్యవృత్తిలో గడిపారు. కాని మా తల్లిగారు కుటుంబ విషయంలో బిడ్డల పెంపకము చూచేది. ప్రతిరోజు భోజనమునకు ఒక దైవజనుని ఆహ్వానించేది. దైవజనులంటే ఎంతో గౌరవించేది. అందువలన చిన్నతనము నుండి దైవజనులంటే నాకు భయముగా వుండేది. ఆదివారం నాడు మమ్ములను ఆటలాడుకోనిచ్చేది కాదు.

బి.యస్సీ మొదటి సంవత్సరం వరకు నేను నామకార్ధ క్రైస్తవ జీవితం గడిపాను. వేసవి సెలవల్లో మా మేనత్త మేరి మహితగారింటికి రాజమండ్రి వెళ్లాను. ఆవిడ ప్రార్ధన చేసి యిర్మీయా 1:18,19 చదివి ప్రవచనము చెప్పింది. ఆ రాత్రి నేను ప్రార్ధనలో గడిపి, నా పాపమును ఒప్పుకొని ప్రభువును నా స్వరక్షకునిగా అంగీకరించాను. రెండవ సంవత్సరములో మహిళా కళాశాలలో ప్రెయర్ ఫెలోషిప్ ప్రారంభించి సాయంకాలం 6 నుండి 7 వరకు ప్రార్ధించేదానను. స్టడి సమయము 10 గంటలకు అయిపోయిన తర్వాత గ్రూపులుగా కూడి ప్రార్ధించేవారము.

నెల్లూరు వాస్తవ్యులు తాతపూడి దేవిడ్ ఆల్‌ఫ్రెడ్‌గారు తహసీల్దారుగా వెంకటగిరిలో పనిచేస్తూ మా కుటుంబంతో స్నేహంగా వుండేవారు. వారి మూడవ కుమారుడు అరుణ్‌రాయ్ సివిల్ ఇంజనీరుగారితో నా వివాహము 1982 జూన్ 11న వెంకటగిరి లూథరన్ చర్చిలో జరిగినది. మాకు ఇద్దరు సంతానం. బాబు రోమెల్‌రాయ్, కుమార్తె స్నిగ్ధరాయ్. మా తల్లిగారు మమ్ములను ఎలా పెంచారో, అలానే నేను నా పిల్లలను పెంచాలని ప్రభువును ప్రార్ధించేదానను. 1984లో కంచర్ల ప్రభుదాసుగారు దౌని హాలు చర్చికి పాస్టరుగా వచ్చిన తర్వాత వాక్యములో ఉజ్జీవము కలిగినది. 1985లో బాప్తిస్మము తీసికొన్నాను. అన్నిటి నుండి ప్రభువు నన్ను సేవలోకి పిలిచాడని నమ్మాను. అప్పుడు నా వయసు 23 సంవత్సరాలు. అయినా యూత్ డైరెక్టరుగాను, క్వయర్ డైరెక్టరుగాను పని ప్రారంభించాను. అయినా నా హృదయం తృప్తిపడలేదు. పెద్ద పెద్ద కన్వెన్షన్స్, రివైవల్ మీటింగ్స్ పెట్టించ్చాను. ఇండియా ఇవాంజలికల్ మిషన్‌కి ఏరియా సెక్రటరీగా పనిచేశాను.

ఈ పనులన్నిటికి తెరచాటున వుండి నడిపించింది నా భర్తగారే. ఆయన నన్ను ప్రోత్సహిస్తూ కుటుంబ వ్యవహారాలన్నీ చూస్తూ మరలా తన ఇంజనీరింగ్ పనులు నిర్వహించేవారు. నా కుమారుడు చిన్నతనంలోనే కీబోర్డు వాడటం ప్రారంభించాడు. కుమార్తె స్నిగ్ధ యు.కె.జిలో కీరవాణిగారి 'నిదురపో యేసయ్య' పాట చక్కని స్వరముతో పాడేది. ఎప్పుడూ కూడా సినిమా పాటలు పాడలేదు. తను జన్మించినది మొదలు ఒక్కసారి కూడ సినిమా హాలులో అడుగుపెట్టలేదు.

బాప్టిస్టు వరల్డ్ అలియన్స్ వారు నెల్లూరు వచ్చారు. దౌని హాలు తరపున నా కుమార్తె స్నిగ్ధ శాస్త్రీయ సంగీతము ఆలపించింది. వారు లండన్‌కు, హాలెండ్‌కు ఆహ్వానించారు. ఇది దేవుని మహాకృప మాత్రమే అని తల్లిగా నేనను కుంటాను. మరలా రెండవసారి కూడ లండన్, నార్తరన్ ఐలండ్స్‌కి ఆహ్వానించారు. భారతదేశం నుండి నా కుమార్తె ఒక్కదానినే ఆహ్వానించారు. ఆమె విదేశాలలో పాడుచున్నంత సేపు ఫోటోగ్రాఫ్లు చూసినప్పుడు దేవునికెందుకు మాపై ఇంత ప్రేమ అనుకొనే దానను.

నేను ఒకసారి గుడ్‌ఫ్రైడే రోజు పాట పాడే ముందు పాట శృతి తెలియక దేవా, నా కుటుంబములో ఎవరైనా శృతి పెట్టేవారు లేరే అని ఒక్కక్షణం కన్నీరు విడిచాను. నా ప్రభువు నా కన్నీరు చూసి నా కుమారుడిని నైపుణ్యము కలిగిన కీబోర్డు ప్లేయరుగా నిలబెట్టాడు.

2000 సంవత్సరములో జెమిని టి.విలో పాడటానికి నేను మద్రాసు వెళ్ళాను. మా బాబు పదవ తరగతి డిస్టింక్షన్‌లో పాసయ్యాడని తెలిసి బహుమతిగా చిన్న కీబోర్డు కొని తెచ్చాను. అది వాయించగలడన్న నమ్మకం లేదు. బ్రదర్ పీటర్ దగ్గర ప్రతిష్టించారు. మిసెస్ నెహ్రూగారు ధైర్యం చెప్పి ప్రార్ధించి నీ యిల్లే ఒక క్వయిర్ నిలయం అవుతుంది అని ప్రవచించారు. బాబు చర్చిలో వాయిస్తుంటే అతని వ్రేళ్ళ కదలిక చూసిన ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయేవారు.

ఒకరోజు సుప్రసిద్ధ సంగీత గాయకుడు శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారు 'ప్రేమమూర్తి' క్యాసెట్‌లో మొదటి పాట పాడినప్పుడు బాబును గమనించి నువ్వు వెస్ట్రన్ ఎక్కడ నేర్చు కున్నావు? అని అడిగారు. ప్రభువే నాకు నేర్పించారు అని చెప్పి, ఆయనే నా టీచర్ అన్నాడు. ఎంతోమంది సినీ ఆర్టిస్టులు ఎన్నో ఆశలు చూపించినప్పటికీ నెల్లూరులో కూడ అనేక ప్రోగ్రాంలకు పిలిచినా ప్రభువు పని తప్పితే మరొకటి చెయ్యలేదు బాబు. రోమెల్ రాయ్ ఎం.బి.ఏ., బి.టెక్. చదివాడు.

2005లో నెల్లూరు వాస్తవ్యులు బ్రాహ్మణులైన నాగేశ్వరరావు, గీత దంపతుల ఏకైక కుమార్తె పల్లవితో క్రైస్తవ వివాహము జరిగినది. వారికి దేవుడు స్వాస్థ్యముగా ప్రిన్స్ ఆల్‌ఫ్రెడ్ క్రిసెండోరాయ్‌ని కుమారునిగా అనుగ్రహించాడు.

నేను గుంటూరులో బి.యస్సీ. చదివేటప్పుడు మదర్ తెరీసా వచ్చారు. బహిరంగ సభలో మా హాస్టల్ నుండి నేను ప్రతినిధిగా వెళ్ళాను. ఆమె ప్రసంగానికి కరిగిపోయాను. మరునాడు బి.యిడి కాలేజికి వచ్చినప్పుడు కానుకలు సమర్పించి ఆమెతో ఫోటో తీయించుకున్నాను. మే ఐ కిస్ యు అని ఆమెను ముద్దు పెట్టుకున్నాను. ఆమె నాకు రోల్‌మోడల్ అయ్యారు.

బిడ్డలు చదువులోను, మిగిలిన విషయాలలోను వృద్ధిలోనికి వచ్చారు. ఇప్పుడు సమాజ సేవ క్రీస్తు ప్రభువు కృపతో చేయాలని యాకోబు 1:27ను క్రియా రూపకములో చేస్తున్నాను.

హన్నాకృప ద్వారా నా సాక్ష్యము ప్రచురించిన ప్రభువునకు నా వందనములు, స్తుతులు.


ప్రార్ధించండి! పాల్గొనండి!!

## భారతదేశ రక్షణ కొరకై ప్రత్యేక ప్రార్ధన సభలు

**ఆగష్టు 13,14 తేదీలలో**

**గమనిక : సంఘకాపరులకు, సువార్తికులకు మాత్రమే**

భారతదేశం నలుమూలల నుండి సుమారు 4000 మంది పాస్టర్లు, సువార్తికులు 'భారదేశ రక్షణ' అనే దర్శనం కలిగి ప్రార్ధించుటకు మరియు ప్రణాళిక రూపకల్పనకు మద్రాసు పట్టణములోని అపొస్తలిక్ క్రిస్టియన్ అసెంబ్లి' ఆవరణములో ఏర్పాటు చేయబడిన కూడికలకు వచ్చుచున్నారు. 13 మరియు 14 తేదీలు దర్శనము గురించి మాత్రమే కార్యక్రమములు జరుగును. ఎవరి చార్జీలు వారే భరించవలెను. వసతి, భోజన సదుపాయములు మాత్రము కల్పించబడును.

వివరములకు : జాతీయ ప్రార్ధన మరియు సంఘ స్థాపన ఆరంభము

మహారాష్ట్ర, గుజరాత్, గోవా (నార్తిండియా)

పాస్టర్ జిమ్మి జోసెఫ్, 09818877357

కేరళ : బ్రదర్ కొర్నేల్ (09740402513), కర్ణాటక : బ్రదర్ రామ్‌పన్ (09886646684), ఆంధ్ర : బ్రదర్ పి. కపాయ్ (09436202700), తమిళనాడు : బ్రదర్ రైనగమ్ (09957196114), నార్త్‌ఈస్ట్ : బ్రదర్ జ్యోతి (09884720545, 09884715342)

**సభావేదిక : అపొస్తలిక్ క్రిస్టియన్ అసెంబ్లీ, 111, బ్రిక్లిన్ రోడ్, పురుషవాకమ్, చెన్నై - 7**

**ఫోన్స్ : 09884720545, 09884715342**

# ప్రయాణంలో మజిలీ

జూన్ నెల 5వ తేదీన యడవల్లి ప్రసాదరావుగారితో కలిసి కడప వెళ్ళటానికి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ స్లీపర్ క్లాసులో రిజర్వేషన్ చేయించుకున్నాను. కాచిగూడ స్టేషన్ నుండి రాత్రి 8-05 గంటలకు బయలుదేరుతుంది. అనేక పనుల వత్తిడిలో మాసాబ్‌టాంక్ వద్ద ప్రసాదరావుగారి ఇంటి దగ్గర నుండి 7-30కి ఆటోలో కాచిగూడ బయలుదేరాము. కాని ట్రాఫిక్‌లో స్టేషన్ చేరుకోలేము అని గట్టిగా భావించాము. అయినా ప్రభువా ఆటో బయలుదేరగానే మేము స్టేషన్ చేరేలోపల ఒక్క ఎర్రలైటు కూడ మమ్ములను ఆపకుండా సహాయం చెయ్యమని ప్రార్థిస్తూనే వున్నాము. ఆటో డ్రైవర్ చాలా హుషారుగా ఆటో నడుపుతూ వున్నాడు. మేము ఏ జంక్షన్ చేరినా ఎర్రలైటు గ్రీన్‌లైటుగా మారేవి. మేము స్టేషన్ చేరి బండిలో కూర్చున్న వెంటనే బండి కదిలింది. దేవునికి వందనములు తెలియ చేశాము.

మరునాడు ఉదయం ఐదు గంటలకు కడప చేరి పులివెందుల బస్సెక్కి 6-30కి పులివెందుల చేరాము. రాజారెడ్డి ఆస్పత్రికి ఆటోలో వచ్చాము. అంత ఉదయాన్నే కూడా దాదాపు 200 మంది స్త్రీ, పురుషులు ఒకరి ఎదురుగా ఒకరు నిలబడి వున్నారు. చివరలో వై.యస్.పురుషోత్తమరెడ్డి గారు, సామ్యూల్ జాన్‌గారు మరి కొందరు దైవజనులు నిలబడి పాటలు పాడుచున్నారు. మేము కూడా ఆ ప్రార్థనలో వారితో కలిశాము. లయోలా కాలేజీ లెక్చరర్‌గారైన మాతం ఓబులరెడ్డిగారు వాక్యమునందించారు. ప్రార్థన ముగిసిన తర్వాత పురుషోత్తమ రెడ్డిగారు కంటి ఆపరేషన్ జరిగిన వారి కండ్లను పరీక్షించి మందులు అందిస్తున్నారు. పురుషోత్తమ రెడ్డిగారు ఈ విధంగా కొన్ని వేలమందికి తన జీవితములో కంటి ఆపరేషన్లు ఉచితంగా జరిపించాడు.

★ ★ ★

మే నెలలో నెల్లూరు రామలింగారెడ్డినగర్‌లో నివశించే అనితారాయ్‌గారు హన్నాకృప మాసపత్రికకు వెయ్యి రూపాయలు చందా పంపించారు. వారికి కృతజ్ఞతగా నా రచనలు పంపించాను. వారంరోజుల తర్వాత వారు నాకు ఫోన్ చేసి నా రచనలలో కొన్నింటిని రకానికి పాతిక పంపించమన్నారు. నేను మీకెందుకు అన్ని పుస్తకాలు అని అడిగితే మీ రచనలు సువార్తికులకు ఎంతో మార్గదర్శకంగా వున్నాయి. కనుక మీ దగ్గర కొని సువార్తికులకు ఉచితంగా ఇవ్వాలను కుంటున్నాను అన్నారు. నేనే స్వయంగా నెల్లూరు వచ్చి మీకిస్తాను అన్నాను నేను. వారు నన్ను 11వ తేదీ రమ్మన్నారు.

ఒక రోగికి ప్రార్థన చేయుటకు నన్ను తీసికొని వెళ్ళారు. ఆమె పేరు సాగరిక. మంచము మీద అపస్మారక స్థితిలో వున్న ఒక సోదరి. ఆమెకు ఏడు సంవత్సరాల కుమార్తె అనితగారు ఇలా చెప్పారు. నేను ఒకరోజు దౌని చర్చ్‌కి ప్రార్థనకు వెళ్తుంటే ఒక స్త్రీ తన తల్లితోను కుమార్తెతోను కూర్చుని వున్నది. తలమీద వెంట్రుకలు తీయబడియున్నం దున తిరుపతి వెళ్లి వస్తున్నారేమోనని లోనికి వెళ్ళి మరలా తిరిగివస్తూ అమ్మా చర్చ్‌లో మిమ్ములను ఏమీ ఆకర్షించినది అని అడిగారు.

మేము తిరుపతి వెళ్ళలేదు నాకు బ్రైన్‌ట్యూమర్ ఆపరేషన్ జరిగింది. డాక్టరుగారు నా జీవితానికి పెట్టిన గడువు ముగిసిపోయింది. అయినా నేను ఇంకా బ్రతికి యున్నాను. మేము అన్యులము యేసుప్రభువును విశ్వసించాను. నేను మరణించే లోపల బాప్తిస్మము తీసికోవాలని ఆశపడుచున్నాను అన్నది. కాని ఆమెకు ఆపరేషన్ జరిగి వున్నందున ఏమైనా అపాయము సంభవించునేమో అని పాస్టరుగారైన రెవ. గంగిపోగు పీటరుగారు భయపడ్డారు. అప్పుడు ప్రభువు బిడ్డ విశ్వాసి అయిన డాక్టరు సుధాకర్ (నారాయణ ఆసుపత్రి, నెల్లూరు) వచ్చి దగ్గరుండి బాప్తిస్మము ఇప్పించారు. అప్పటి నుండి డాక్టరు సుధాకర్‌గారు మరికొందరు స్త్రీలు రోజూ వచ్చి సాగరిక కొరకు ప్రార్థిస్తున్నారు' అని చెప్పింది.

ఆ రోజు ఆ సహోదరి అనిత, తాతపూడి ఆరూన్‌రాయ్ గార్ల వివాహము జరిగిన రోజైనందున పాస్టరుగారు, మరికొందరు బంధువులు పార్థనకు హాజరయ్యారు. వారికి కొడవటికంటి రచనలు పంచిఇచ్చారు.

★ ★ ★

మే నెలలో హైదరాబాద్, కూకట్‌పల్లి నుండి సహోదరుడు అశోక్ ఫోనుచేసి కొడవటికంటి రచనలు ఒక సెట్ వి.పి.

పోస్టులో పంపించమన్నారు. వి.పి. పోస్టు చాలా ఖరీదు కనుక కొరియర్‌లో పంపిస్తాను, నేను హైదరాబాద్ వచ్చినపుడు డబ్బులు ఇవ్వండి అని రచనలు అన్నిటితో పాటు హన్నాకృప ప్రతులను కూడ పంపించాను. సహోదరుడు అశోక్ హన్నాకృపలో ముద్రించబడిన ఆన్‌లైన్ అకౌంట్‌కి 1000 రూపాయలు పంపించారు. పుస్తకాల విలువకు మించిన డబ్బు పంపించియున్నందున మరియొక సెట్ పుస్తకాలు వారికి పంపించాలనుకున్నాను.

జూన్ 15న సహోదరుడు యడవల్లి ప్రసాదరావుగారిని రాష్ట్రప్రభుత్వం బయోకెమికల్స్‌కు సంబంధించిన కాన్ఫరెన్సు నకు హజరవుటకు అమెరికా పంపిస్తున్నందుకు వారికి వీడ్కోలు పలుకుటకు హైదరాబాద్ ప్రయాణ మయ్యాను. ఉదయము 7 గంటలకు రచనలు తీసికొని కూకట్‌పల్లి ఎగ్జిబిషన్‌కి ఎదురుగా వున్న కల్వరిటెంపుల్‌లో ప్రవేశించాను. దాదాపు 15మంది ఒకే యూనిఫారము ధరించిన పాతిక సంవత్సరాలు మించని వయస్సు కలిగిన యవనస్తులు ఆదివారం 8-30కు ప్రారంభమయ్యే మొదటి ఆరాధనకు సంబంధించిన పనులు చేస్తున్నారు. సహో. అశోక్ నన్ను టెంపుల్‌కి ఎదురుగా వున్న నైనాగార్డన్స్‌కు తీసికొని వెళ్ళారు.

అక్కడికి సుమారు ఆరువేలమంది ఆరాధనకు వస్తారని కుర్చీలు వేస్తున్న బహు భారమైన పనిని సంతోషంగా చేయటం చూశాను. నలుగురు యవనస్తులు ప్రార్ధనలో నడిపిస్తున్నారు. సహోదరడు సతీష్ కుమార్‌గారి క్యాసెట్స్, సి.డిలు, రచనలు ఆరు స్టాల్స్‌లో సిద్ధంగా వుంచారు. ఆరోజు సాయంకాలం సహోదరుడు సతీష్‌కుమార్ ఇశ్రాయేలు దేశము సందర్శించ మన్నారని తెలిసినది. ఈ కాలమునకు ఈ పట్టణములో ప్రభువు యొక్క కార్యములను కన్నులారా వీక్షించ ననుగ్రహిం చిన ప్రభువును స్తుతించాను.

★ ★ ★

ప్రకాశంజిల్లా చీమకుర్తిలోని దైవజనుడైన బాలస్వామి గారి అభ్యర్ధన మేరకు రెండు నెలల క్రితం ఆచార్య ఆరార్కే మూర్తిగారిచే దైవసందేశాలను వినిపించుటకు జూన్ 25,26 తేదీలు ఎంపిక అయినవి. సభలకు వారిని తోడ్కొని వచ్చుటకు 24 ఉదయం రామంతాపురంలోని ఆరార్కేమూర్తిగారిని చూశాను.

చీమకుర్తిలోని సువార్త సభలకు హాజరగుటకుగాను 48 గంటల ముందుగానే సిద్ధపడవలసి వచ్చింది. ప్రతి పది నిమిషాలకు ఆయన ప్రార్ధన కొరకు వచ్చే ఫోను కాల్స్ అన్నిటిని ఓపికగా తీసుకుంటారు. ఆయన ముఖంలో ఏ మాత్రం విసుకు ఎన్నడూ కనిపించలేదు. జూలై 9న లండన్ వెళ్ళవలసిన కార్యక్రమమునకై వీసా పొందుటకు సహాయ పడుతున్న విశ్వవాణి కోఆర్డినేటర్‌గారైన అలగ్జాండర్‌గారు, మూర్తిగారు వీసా వ్యవహారాలులో తలమునకలైయున్నారు. 24 ఉదయం నుండి 25 మధ్యాహ్నం వరకు వచ్చిన అన్ని అడ్డంకులను అధిగమించి ఆయన ప్రయాణమయ్యారు.

ప్రభువు బిడ్డ అమీర్‌పేట వాస్తవ్యులు సహో. దానియేలు పిళ్ళైగారు ఎ.సి. కారు పంపించినందున ప్రయాణము సాఫీగా జరిగింది. మేము రాత్రి 8 గంటలకు ఒంగోలు చేరాము. మూర్తిగారు ప్రసంగం పూర్తి కావచ్చినప్పుడు రాత్రి 10-15 లకు భయంకరమైన వర్ష సూచనగా కొన్ని చినుకులు పడినవి. కాని మనుష్యులు ఎవరిని తడపకుండానే వెళ్ళిపోయినవి.

రాత్రి 2 గంటలకు మరలా హైదరాబద్ ప్రయాణం కొనసాగించారు. నేను (ఎవరైనా) ప్రభువు కొరకు బహుగా పాటు పడుతున్నాను అని అనుకున్నాను కాని 80 సం॥ల వయస్సు కలిగిన ఆచార్య ఆరార్కేమూర్తిగారితో ఒకరోజంతా గడిపిన తర్వాత ప్రభువు కొరకు నేనేమి కష్టపడటం లేదని తెలుసుకున్నాను.

**చందా పంపదలచిన వారు :**

మా యొక్క బ్యాంక్ (S.B.I.) ఆన్‌లైన్ అకౌంట్ ద్వారా పంపవచ్చును.

| | |
|---|---|
| నెం.**10957294362** | నెం.**10604333112** |
| స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| ఒంగోలు | నెల్లూరు |
| కె. సామ్యేల్ రాజేంద్ర | కె. సామ్యేల్ రాజేంద్ర |

# సువార్తలలోని యేసు కథ



మరుక్షణం తన వెనుక నిలుచున్న వారంతా తనను వదలి దూరంగా వెళ్ళి నిలుచున్నారు. తన తల్లిదండ్రుల కొరకు చూశాడు. వారిద్దరు కూడా తన వైపుకు తిరిగి చూడకుండా వెళ్ళిపోతున్నారు. మొదట్లో తనకు అర్థంకాలేదు. కాని ఎవరైనా యేసును క్రీస్తు అని ఒప్పుకుంటే సమాజంలో నుండి వారిని వెలివేస్తారని ఎప్పుడో ఎక్కడో అనుకోవడం తను విన్నాడు. కనుకనే తన తల్లిదండ్రులు వానికి వయస్సు వచ్చింది వాడినే అడగండి అని పరిసయ్యులతో అన్నారు. తాను ఇప్పుడు తన తల్లిదండ్రులకు కూడా ఏమీ కాడు. తను ఇప్పుడు చచ్చిన వానితో సమానము.

గ్రుడ్డివానిగా సమాజములో బ్రతికి వున్నాడు. ఇప్పుడు యేసు కళ్ళు ఇచ్చి సమాజమునకు దూరం చేశాడు. అయినా ఆయనకి దగ్గరగా చేసుకోలేదు. ఆయన ఎక్కడ వుంటాడో ఎవరికీ తెలియదు. ఈ రోజు యెరూషలేము, రేపు సమరయ, ఎల్లుండి గలలియలో వుంటాడని విన్నాడు. దేశములో ఎంతో మంది పుట్టుగ్రుడ్డి వారు వున్నారు. అయినా ఆయన అడగకుండానే నా వద్దకు వచ్చి నన్ను కరుణించాడు. ఇలా కరుణించినందువలన ఇలా వెలి వేయబడతానని కూడా ఆయనకు తెలుసు.

ఇంతకు ముందు కళ్ళు లేనందున ప్రజల సహాయంతో తాను బ్రతుకుతూ వృద్ధులైన తన తల్లిదండ్రులను బ్రతికించాడు. ఇప్పుడు తనకు కళ్ళు వున్నాయి. అడుక్కోలేడు, కష్టపడి పని చెయ్యడానికి సమాజంలో తనను ఎవరైనా తాకినా వారు కూడా వెలివేయబడతారని భయం. కళ్ళున్న వారిని చూడాలనే కోరిక చిన్నతనంలోనే తనలో చనిపోయినిది. నలభై సంవత్స రాల జీవితం ముగింపుకు వచ్చిన సమయంలో యేసు తనకు కళ్ళిచ్చి మనుష్యుల బాహ్య రూపాలనే కాక పరిసయ్యుల ద్వారా మనుష్యుల అంతరంగాలను కూడ చూడగలిగాడు.

ఇప్పుడు తనకున్న ఒకే ఆశ తనకు కళ్ళిచ్చిన యేసును చూడాలి తను పుట్టి పెరిగిన నడచిన ప్రదేశాలను కళ్ళు లేకున్నా నడువగలడు కాని తానెన్నడు చూడని మనుష్యులను చూడని ప్రదేశాలను ఎలా కనుక్కోవాలి. తనిప్పుడు వయస్సున్న పసివాడు. ప్రతి ఒకటి తెలుసుకోవాలంటే ఎవరినో ఒకరిని అడగాలి. కాని తనను సమాజం వెలివేసిన తర్వాత తన దగ్గరకు వచ్చే వాళ్ళు లేరు. తనను వారి దగ్గరకు కూడ రానీయరు. ఉదయాన్నే లేచి, ఈ రోజు ఎక్కడికైనా దూర ప్రాంతంలో తనను వెలివేశారన్న సంగతి తెలియని వారి మధ్యకు వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు.

తన ఇంట్లో నుండి బయటకు అడుగుపెట్టగానే ఎదురుగా ఒక యవనస్తుడు నిలబడి వున్నాడు. ఆయనను ఇంతకు ముందు ఎన్నడు చూడకపోయినా ఆయన తనకోసం వచ్చినట్లుగా తోచింది. ఆయన దగ్గరకు రాగానే ఆయన నీవు దేవుని కుమారునియందు విశ్వాసముంచు చున్నావా? అనిన మాట, ఆ స్వరము ఇంతకుముందు తను విన్నదే. నీవు సిలోయము కోనేటికి వెళ్ళి కడుగుకోమని అన్నది ఆ స్వరమే. 'ప్రభువా, నేను ఆయనయందు విశ్వాస ముంచుటకు ఆయన ఎవరు?' అన్నాడు దీనంగా. 'నీవాయనను చూచుచున్నావు. నీతో మాటలాడుచున్నవాడు ఆయనే' అన్నాడు. ఆ మాటలు వింటుండగానే తన కాళ్ళు వంగి పోయాయి. హృదయంలో ఆనందం, దుఃఖం రెండూ ఒకేసారి వచ్చాయి. ఆయన పాదాల మీద తన రెండు చేతులు వుంచాడు.

యేసు వంగి అతని భుజము మీద చేయి వేసి పైకి లేపాడు. ఇంతలో ముగ్గురు నలుగురు ఒక చిన్న గుంపు తయారైంది. ప్రభువా, నేను విశ్వసించుచున్నాను. అని మరలా ఆయన పాదాల మీద చేతులు ఆనించి లేచి నిలుచున్నాడు.

యేసు చుట్టు వున్న జనసమూహము వైపు చూచి చూడనివారు చూడవలెననియు, చూచువారు గ్రుడ్డివారు కావలెననియు అను తీర్పు నిమిత్తము నేనీలోకమునకు వచ్చితిని అన్నాడు. వెంటనే అప్పటి వరకు యేసు వెనుక గుంపులో వున్న ఒక వయసైన పరిసయ్యుడు 'మేము గ్రుడ్డివారమా?' అన్నాడు. 'యేసు అతనివైపు చూచి 'మీరు గ్రుడ్డివారైతే మీకు పాపము లేకపోవును గాని, చూచుచున్నామని మీరిప్పుడు చెప్పుకొనుచున్నారు గనుక మీ పాపము నిలిచియున్నది' అని అన్నాడు. ఇప్పుడు కళ్ళు తెరువబడి నప్పటి నుండి మొదలైన వేదనలను రోదనను ఒంటరిగా

భరించిన అతనికి తన వేదనలు పంచుకోవటానికి దేవుని కుమారుడే స్వయంగా నడచి తన వద్దకు వచ్చాడు కనుక ఇప్పుడు లోకమంతా తనను వెలి వేసి యేసును చేరువలోకి చేర్చింది.

దేవాది దేవుడైన యెహోవాను గురించి ప్రవక్తయైన యెషయా గొర్రెల కాపరివలె ఆయన తన మందను మేపును. తన బాహువుతో గొర్రె పిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకొని మోయును. పాలిచ్చు వాటిని ఆయన మెల్లగా నడిపించును అని 40వ అధ్యాయములో వ్రాసియున్నాడు. ఇప్పుడు కుమారునిగా ఈ లోకములోనికి వచ్చినప్పుడు ఆయనే గొర్రెపిల్ల అయ్యాడు. యోహాను ఆయనను గూర్చి సాక్ష్య మిచ్చుచు 'ఇదిగో లోకపాపములను మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల' అన్నాడు.

ఇశ్రాయేలు దేశము అందులో యూదయ అంతా కొండ లోయల ప్రాంతము. వ్యవసాయము కంటె గొర్రెల మందలు కలిగి వుండుట ప్రసిద్ధి. అయితే యిర్మీయా ప్రవక్త గొర్రెల కాపరులు మంద చెదరిపోవుటకు కారణమన్నాడు. ఇప్పుడు యేసుప్రభువు తనను తాను గొర్రెల కాపరిగా చెప్పాడు. నేను గొర్రెలకు మంచి కాపరిని. మంచి కాపరి గొర్రెల కొరకు తన ప్రాణము పెట్టును అని, దానిని మరలా తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను. ఇందు వలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు. ఎవడును నా ప్రాణమును తీసి కొనడు. నా అంతట నేనే దాని పెట్టుచున్నాను. దాని పెట్టు టకు నాకు అధికారము కలదు. దాని తిరిగి తీసికొనుటకును నాకు అధికారము కలదు. నా తండ్రి వలన ఈ ఆజ్ఞను పొందితిని అని అన్నాడు.

యేసుప్రభువు తనే తండ్రి అని తనే కుమారుడు అని సొంత గొర్రెలు, బయట గొర్రెలు – కాపరి స్వరము అని ఈ మాటలు మాట్లాడినప్పుడు ఈ మాటలను బట్టి యూదులలో మరల బేధము పుట్టెను. ఆయనను చూసి – ఆయన దయ్యము పట్టినవాడని అన్నారు. కొందరు ఆయన వెర్రివాడు వాని మాట ఎందుకు వింటున్నారు? అని అన్నారు. ఒకాయన ముందుకు వచ్చి – 'ఇవి దయ్యము పట్టిన వాని మాటలు కావు. దయ్యం గ్రుడ్డివాళ్ళకు ఎట్లా దృష్టిని కలిగించగలదు' అన్నాడు.

ఆలయ ప్రతిష్ఠ పండుగ యెరూషలేములో జరుగు తుంది. అది చలికాలం. మందిరావణములో సొలొమోను మండపము దగ్గర యేసు నడుస్తూ వున్నాడు. యూదులు ఆయన చుట్టూ గుమిగూడారు. 'నీవు ఎంతకాలం సందేహంలో వుంచుతావు. నీవు క్రీస్తువైనట్లయితే దాచకుండా చెప్పు' అన్నారు. 'ఆ విషయం నేను ఇదివరకే చెప్పాను. కాని మీరు నమ్మటం లేదు. నా తండ్రి పేరట నేను చేయుచున్న అద్భుతాలే నేను ఎవరన్న దానికి రుజువు. కాని మీరు నా మందకు చెందిన వారు కాదు. కాబట్టి నన్ను విశ్వసించుట లేదు. నా గొర్రెలు నా మాటలు గుర్తిస్తాయి. నాకు వాటిని గురించి తెలుసు. అవి నన్ను అనుసరిస్తాయి. వాటికి నేను అనంత జీవితం ఇస్తాను. అవి ఎన్నటికి మరణించవు. వాటిని నా అండ నుండి ఎవరూ తీసికొని పోలేరు. వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికన్నా గొప్పవాడు. నా తండ్రి అండ నుండి వాటిని ఎవ్వరూ తీసికొనిపోలేరు.

నేను, నా తండ్రి ఒకటే అని అన్నాడు యూదులు ఆయనను కొట్టాలని మరలా రాళ్ళెత్తారు. కాని యేసు వాళ్ళతో 'నేను నా తండ్రి చేయుచున్న ఎన్నో మంచి పనులు చేశాను. వాటిలో దేనిని చేసినందుకు మీరు నన్ను కొట్టాలని అను కుంటున్నారు?' అని అన్నాడు.

'నువ్వు మంచి పనులు చేస్తే ఎందుకు రాళ్ళు రువ్వు తాము. కాని నీవు దైవదూషణ చేస్తున్నందుకు, మనిషివై దేవుడని అంటున్నందుకు నిన్ను చంపదలచాము' అన్నారు. యేసు సమాధానంగా 'మీ ధర్మశాస్త్రంలో మీరు దేవుళ్ళని దేవుడు అన్నట్లు వ్రాయబడి వుంది. మీ ధర్మశాస్త్రం అసత్యం చెప్పదు. దేవుడు తన సందేశం విన్న ప్రజల్ని దేవుళ్ళుగా అన్నాడు. తండ్రి నన్ను ఎన్నుకొని తన కార్యం చేయడానికి ఈ లోకం లోనికి పంపాడు. మరి నేను దేవుని కుమారుడ్ని అనటం ఆయనని దూషించటం ఎలా అవుతుంది? నేను నా తండ్రి కార్యం చేస్తే తప్ప నన్ను విశ్వసించకండి. నేను నా తండ్రి కార్యాన్ని చేశాను కనుక మరి నన్ను విశ్వసించక పోయినా కనీసం నా కార్యాన్ని విశ్వసించండి. అలా చేస్తే నా తండ్రి నాలో వున్నాడని నేను నా తండ్రిలో వున్నానని మీకు స్పష్టంగా తెలిసిపోతుంది' అని అన్నాడు.

వెంటనే వాళ్ళు యేసుని బంధించాలని మరొకసారి ప్రయత్నం చేశారు. కాని ఆయన అక్కడ నుండి వెళ్ళిపోతుంటే వాళ్ళేమి చెయ్యలేకపోయారు.

# ఏది నిజము? ఏది అబద్ధము? 3

**(లోకానికి బైబిల్ సవాల్)**

హేతువాదుని ప్రశ్న - 10

**యాకోబు సంతానం ఎందరు?**

ఆది. 46:26,27, 'యాకోబు కోడండ్రను వినాయించి అతని గర్భవాసమున పుట్టి యాకోబుతో ఐగుప్తునకు వచ్చిన వారందరు అరువది ఆరుగురు. ఐగుప్తులో అతనికి పుట్టిన యోసేపు కుమారులిద్దరు; ఐగుప్తునకు వచ్చిన యాకోబు కుటుంబపు వారందరు డెబ్బదిమంది'.

అపొ. 7:14, 'యోసేపు తన తండ్రియైన యాకోబును తన స్వజనులందరిని పిలువనంపెను; వారు డెబ్బది యయిదుగురు.

నిర్గ. 1:5, 'వీరిలో ప్రతివాడును తన తన కుటుంబముతో వచ్చెను. యాకోబు గర్భమున పుట్టిన వారందరు డెబ్బదిమంది. అప్పటికి యోసేపు ఐగుప్తులో వుండెను.

**జవాబు :** ఒక స్థలములో 70 మంది తర్వాత 75 మంది. ఆ రోజులలో కుటుంబములు పెద్దవి. ఈ ఐదుగురు ఆ తర్వాత లెక్కించినప్పుడు క్రొత్త శిశు జననములు కలిగి యుండ వచ్చును. లేదా ఒకటి బిడ్డలు మరొకరి ఇండ్లలో పెంచబడుచు లెక్కలో చేరియుందురు.

హేతువాదుని ప్రశ్న - 11

**సమాధి ఎక్కడ? స్థలమెవరిది?**

ఆది. 50:13, 'అతని కుమారులు కనాను దేశమునకు అతని శవమును తీసికొనిపోయి మక్పేలా పొలమందున్న గుహలో పాతిపెట్టిరి. దానిని ఆ పొలమును అబ్రాహాము తనకు శ్మశానము కొరకు స్వాస్థ్యముగా నుండు నిమిత్తము మమ్రే యెదుట హిత్తీయుడైన ఎఫ్రోను యొద్ద కొనెను'.

అపొ. 7:15,16, 'యాకోబు ఐగుప్తునకు వెళ్ళెను; అక్కడ అతడును మన పితరులును చనిపోయి అక్కడ నుండి షెకెమునకు తేబడి, షెకెములోని హమోరు కుమారుల యొద్ద అబ్రాహాము వెలయిచ్చి కొనిన సమాధిలో ఉంచబడిరి'.

**జవాబు:** ఆ దినముల ఆచారము ప్రకారము సమాధులు చిన్న చిన్న రాతి గుహలు. కొన్ని తొలచబడినవి. కొన్ని నిర్మించ బడినవి. కొన్ని ప్రకృతి సిద్ధముగా ఏర్పడినవి. ఈ కాలపు సమాధుల తోటలవలె వరుసగ భూమిలో వేలాది జనాభాను పూడ్చిపెట్టు వసతులు ఆనాటి రాతి గుహలకు వీలుకాదు. యాకోబు మరియు వారి పితరులు అందరూ ఒకరి వద్ద వెల యిచ్చి కొనిన రాతి గుహలో పట్టనందుననే మరియొకని వద్ద కొనియుండవచ్చును. మనవలె శవమును దహనము చేయుటగాని, గొయ్యి త్రవ్వి మట్టిలో పూడ్చివేయుటగాని వారు చేయరు.

హేతువాదుని ప్రశ్న - 12

**ఎన్ని సంవత్సరములు ఇశ్రాయేలీయులు ఐగుప్తునందు బాధింపబడిరి?**

నిర్గమ. 12:40, 'ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నివసించిన కాలము నాలుగువందల ముప్పది సంవత్స రములు'.

గలతి. 3:16,17, 'నేను చెప్పునదేమనగా -నాలుగు వందల ముప్పది సంవత్సరములైన తరువాత వచ్చిన ధర్మశాస్త్రము, వాగ్దానమును నిరర్థకము చేయునంతగా పూర్వ మందు దేవునిచేత స్థిరపరచబడిన నిబంధనను కొట్టివేయదు'.

అపొ. 7:6, 'అయితే దేవుడు -అతని సంతానము అన్యదేశమందు పరవాసులగుదురనియు, ఆ దేశస్థులు నన్నూరు సంవత్సరముల మట్టుకు వారిని దాస్యమునకు లోపరచుకొని బాధపెట్టుదురనియు చెప్పెను'.

విమర్శ: అబ్రాహాము దేవుని పిలుపునందుకొన్న తరువాత యాకోబు అతని కుమారులు రెండు వందల పదహారు సం॥ల వరకు ఐగుప్తునందు ప్రవేశించలేదు. (మరియు అబ్రాహాము చనిపోయిన తర్వాత 112 సం॥లు) అందుచేత ఇశ్రాయేలీ యులు ఐగుప్తునందు 215 సం॥ల కన్నా ఎక్కువ బాధింప బడలేదు.

**జవాబు :** యోసేపు ఐగుప్తులో వున్నకాలము 110 సం॥లు. నిర్గ. 1:5లో వలె యాకోబు గర్భమున పుట్టిన వారు 70 మంది. నిర్గ. 1:7లో ఇశ్రాయేలీయులు బహు సంతానము గలవారై అభివృద్ధి పొంది విస్తరించి వారున్న స్థలము వారి జనాభాతో నిండియున్నది.

మరియు నిర్గ. 1:8లో వలె యోసేపును ఎరుగని కొత్త రాజు అంటే యోసేపు చరిత్రను తరములలో చెప్పుకొను వారుగాని, యోసేపు చరిత్ర తెలియని లేక మరిచిపోవు స్థితికి రావటానికి వందలాది సంవత్సరాలు పట్టియుండాలి.

యోసేపు ఐగుప్తు సామ్రాజ్యాన్ని ఏలినవాడు గనుక అతని చరిత్రను తెలుసుకుంటూ ఇశ్రాయేలు జనాభాను ఆదరించిన రోజులు నాలుగువందల సంవత్సరాలు. నాలుగు వందల సంవత్సరాల తదుపరి వచ్చిన ఐగుప్తు రాజైన ఫరో ఇశ్రాయేలు జనాభా విస్తరణ వారి జన సంఖ్య వారి బలాధిక్యతలు తెలిసికొని, వారి జనసంఖ్యను తగ్గించాలని ప్రయత్నించాడు. అప్పటికే ఇశ్రాయేలు జనముతో కలిసి పోయిన అన్యజనాంగముతో సహా నిర్గ. 12:27 ప్రకారముగా పదిలక్షల జనాభా వుండి వుండవచ్చును.

ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి వెడలునప్పటికి, ఇశ్రాయేలీయులు 10 లక్షల మంది. దేవుడు అబ్రాహాము నకును అతని కుమారులకును వాగ్దానము చేసెను. అటు తరవాత యాకోబు సంతానము ఐగుప్తునందు ప్రవేశించెను. అటు తరువాత ఇశ్రాయేలీయుల దేవుడు తను చేసిన వాగ్దానమును గుర్తుకు తెచ్చుకొని ఐగుప్తు నుండి కానానునకు నడిపించెను. వాగ్దానము ప్రకారమే అబ్రాహాము తన దేశము నుండి బయలుదేరెను. కాని వారు ఐగుప్తునందు ప్రవేశింప లేదు.

హేతువాదుని ప్రశ్న – 13

**24,000 లేక 23,000 – వ్యభిచారమున చచ్చిన వారు ఎందరు?**

నిర్గ. 25:9, 'ఇరువది నాలుగువేలమంది ఆ తెగులు చేత చనిపోయిరి'.

1కొరిం. 10:8, 'మరియు వారివలె మనము వ్యభిచరింపక యుందము; వారిలో కొందరు వ్యభిచరించి నందున ఒక్కదినముననే యిరువది మూడు వేలమంది కూలిరి'.

**జవాబు :** వ్యభిచారము ద్వారా చచ్చినవారు 24 వేలమందా లేక 23 వేలమందా? ఏది నిజమని నీవు అడుగుచున్నావు. ఈ దినములలో వ్యభిచారముచేసి ఎయిడ్స్ వ్యాధి తెచ్చుకున్న వారు ఏ దేశములో ఎంతమంది వున్నారో ఏ సంవత్సరములో ఎంతమంది చచ్చారో చెప్పగలవా? చెప్పలేని వాడివి బైబిల్ గ్రంథములో వ్యభిచారముచేసి చచ్చిన ఇశ్రాయేలీయుల లెక్క చెప్పమనటము నీ అజ్ఞానానికి పరాకాష్ట'.

హేతువాదుని ప్రశ్న – 14

**అహరోను మరణించినది ఎక్కడ?**

సంఖ్యా. 33:37–42, 'కాదేషులో నుండి బయలుదేరి ఎదోము దేశముకడనున్న హోరు కొండ దగ్గర దిగిరి. యెహోవా సెలవిచ్చిన ప్రకారము యాజకుడైన అహరోను, హోరు కొండనెక్కి.... మృతినొందెను. వారు హోరు కొండ నుండి బయలుదేరి సల్మానాలో దిగిరి. సల్మానాలో నుండి బయలుదేరి పూనోనులో దిగిరి'.

ద్వితీ. 10:6,7 'ఇశ్రాయేలీయులు యహకానీయులదైన బెయేరోతు నుండి బయలుదేరి మోసేరుకు వచ్చినప్పుడు అక్కడ అహరోను చనిపోయి పాతిపెట్టబడెను. అతని కుమారుడైన ఎలియాజరు అతనికి ప్రతిగా యాజకుడాయెను. అక్కడ నుండి వారు గుద్గోదకును గుద్గోద నుండి నీటివాగులుగల దేశమైన యొత్బాతాకును ప్రయాణము చేసిరి'.

**జవాబు :** యేసు సిలువ వేయబడిన స్థలమునకు గొల్గొతా అనియు కపాలము అనియు రెండు పేర్లున్నవి. కనుక అహరోను మరణించిన స్థలమునకు రెండు పేర్లు ఉండ వచ్చును. కనుక ఇది సరియైన ప్రశ్న కాదు. హోరు కొండ వద్ద మోసేరు వుండవచ్చును.

హేతువాదుని ప్రశ్న – 15

**ఏడవ దినమును దేవుడు ఆశీర్వదించి పరిశుద్ధ పరచెనా? లేక ఆజ్ఞాపించెను కనుక ఆచరింపవలెనా?**

నిర్గ. 20:1,10,11, 'దేవుడు ఈ ఆజ్ఞలన్నియు వివరించి చెప్పెను. ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతి దినము దానిలో నీవైనను నీ కుమారుడైనను నీ కుమర్తెయైనను నీ దాసుడైనను నీ దాసియైనను నీ పశువైనను నీ యిండ్లలోనున్న పరదేశియైనను ఏ పనియు చేయకూడదు. ఆరుదినములలో యెహోవా ఆకాశమును భూమియు సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి, యేడవ దినమున విశ్రమించెను; అందుచేత యెహోవా విశ్రాంతి దినమును ఆశీర్వదించి దానిని పరిశుద్ధ పరచెను'.

**మకరజ్యోతి నిజమా?**

**శబరిమలై గురించిన నగ్న సత్యాలు**

వచ్చే సంచికలో.......

# North East West South వార్తలు

## చైనాలో బైబిళ్ళ వర్షం

చైనా దేశానికి ఒకప్పుడు రాజధానిగా వున్న నాన్జింగ్ పట్టణంలో 48,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఫ్యాక్టరీలో నిమిషానికి 23 బైబిళ్ళ ఉత్పత్తి చేయడానికి 600 మంది క్రైస్తవేతర ఉద్యోగులు నియమించబడ్డారు. 2008 మే నెలలో ప్రారంభమైన ఈ బైబిళ్ళ ఫ్యాక్టరీలో చైనా దేశపు 10 భాషల్లోనూ, అంధుల కొరకు బ్రెయిలీ లిపిలోను బైబిళ్ళు తయారవుతాయి. ప్రపంచంలో అత్యధిక బైబిళ్ళు ముద్రించే దేశంగా చైనా ప్రసిద్ధినొందబోతుంది. నిన్న మొన్నటి వరకు చైనా క్రీస్తు వ్యతిరేక దేశం

## ఎలాగైనా యిబ్బంది పెట్టాలనే

పద్దెనిమిదేళ్ళు నిండని బాలికలు క్రైస్తవ సన్యాసం పుచ్చుకోకుండా చర్యలు తీసుకోవాలంటూ కేరళ మహిళా కమీషన్ రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన సిఫారసుపై కాథలిక్ చర్చి ఆశ్చర్యం వ్యక్తం చేసింది. పరిణతి చెందని బాలికలు సన్యాసం పుచ్చుకోకూడదనే నిబంధన ఇప్పటికే వుంది. ఇదే ప్రపంచ వ్యాప్తంగా కూడా అమలవుతుంది. చర్చి నిబంధనలు తెలుసుకోకుండా ఇటువంటి సిఫారసు చేయడం దురదృష్టకరం అని సిరో మలబార్ చర్చి అధికార ప్రతినిధి పాల్ థాలెక్కటిల్ అన్నారు.

## క్రైస్తవ దేశానికి ఒక హిందువు అధ్యక్షుడా?

అమెరికా క్రైస్తవ దేశము కాకపోయినా అధిక హిందువులు ప్రచారం చేసే తెల్లవాళ్ల దేవడు యేసుక్రీస్తు అమెరికా వ్యక్తి కాకపోయినా తరతరాలుగా తెలియబడిన వార్త అమెరికా క్రైస్తవుల దేశము. మతోన్మాదులు ప్రచారం చేస్తున్నట్లు అమెరికా నుండి వచ్చే డబ్బుతో భారతదేశంలో మతమార్పిడులు ఎక్కువ అవుతున్నాయంట. అయితే అటువంటి అమెరికా దేశానికి అధ్యక్షుడిగా వుండటానికి పోటీపడుతున్న బారక్ ఒబామా భారతీయ దేవుడు హనుమంతుడిని అదృష్ట దేవుడిగా రహస్యంగా కొలుస్తున్నాడని లోకం కోడైకూస్తుంది. ప్రస్తుతం ఢిల్లీ నుండి ఒక విగ్రహాన్ని ఒబామాకు బహుమానంగా పంపనున్నారు. రహస్య హిందువు అయిన ఒబామా దేశాధ్యక్షుడైతే మతమార్పిడులకు ఇక హద్దుండదు.

## చీమకుర్తిలో సువార్త సభలు

దైవదాసుడైన ఇనపనూరి బాలస్వామిగారి ప్రేరణచే ప్రకాశంజిల్లా చీమకుర్తి గ్రామములో సువార్త సభలు రెవ. డానియల్ కొడవటికంటిగారి పర్యవేక్షణలో జూన్ నెల 25,26,27 తేదీలలో సిద్దావారి ప్రాంగణంలో జరిగాయి. 25వ తేది బుధవారం ప్రఖ్యాత రేడియో, టి.వి. ప్రసంగీకులు ఆచార్య ఆరార్కేమూర్తిగారు దైవవర్తమానము అందించారు. 26వ తేది గురువారం ఒంగోలు, ఇండియా ఎవాంజలిస్టిక్ అండ్ రిలీఫ్ ఫెలోషిప్ డైరెక్టర్, టి.వి. ప్రసంగీకులు, రచయిత రెవ.డా॥ జోసఫ్ కొడవటికంటిగారు ప్రసంగించారు. 27వ తేది శుక్రవారం, గుంటూరు, గుడ్‌న్యూస్ మెసెంజర్స్ డైరెక్టర్‌గారు ఎల్‌షద్దాయ్ చర్చి పాస్టరుగారు, టి.వి. ప్రసంగీకులు రెవ.డా॥ యం.యస్.శాంతవర్ధన్‌గారు ప్రసంగించి రోగుల కొరకు ప్రార్థించారు.